

స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత : నెల్లూరు శ్రీరాములుగారు

సంక్రాంతి

సంపుటి : 79 సంచిక 31 1-8-2008 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-



నెల్లూరు నేతల నపుంసకతత్వం పుణ్యమా అని...

కృష్ణపట్నం రైతుల నోట ఎర్రమట్టి!

కృష్ణపట్నం రేవు పరిసరాలలో 12వేల ఎకరాల భూమి స్వాధీనం చేసుకొని, సెజ్‌ల పేరిట పారిశ్రామికులకు అప్పచెప్పడానికి కుట్ర పన్నుతున్నది రాష్ట్ర ప్రభుత్వం. వారిచ్చే వందల కోట్ల లంచాలకు కక్కుర్తి పడి రైతుల బ్రతుకు నాశనం చేయడానికి సిద్ధమౌతున్నది. కండ్లేరుకు దక్షిణంగా వరగలి నుంచి చిల్లకూరు వరకు గ్రామాలకు గ్రామాలే 'సెజ్' జమీందార్ల పరం కాబోతున్నాయి. ఈ దుర్మార్గాన్ని జిల్లాలోని ఒక్క రాజకీయవాదీ ప్రశ్నించడం లేదు! ఎవరి వాటాలు వారికి అందడమే అందుకు కారణం కావచ్చు.

వివరాలు 4వ పేజీలో

పీలుకు నోరు జారితే పీరువు ఊరు దాటింది



పత్రికా విలేఖరులతో పిచ్చాపాటీగా తాను మాట్లాడిన మాటలు ప్రజల్లోకి వెళ్లిపోవడం చిరంజీవి మనసు కష్టపెట్టింది. రాజకీయాలలో పలుకు నోరు జారితే పరువు వూరు దాటుతుందన్న నిజం రాజకీయాలలోకి రాక ముందే అర్థమైపోయిందాయనకు!

-13వ పేజీలో

వైఎస్ కంట్లో డిఎస్ నలుసు





కొత్త డిసిసి అధ్యక్షుల నియామకం విషయంలో డి.శ్రీనివాస్‌కు ముఖ్యమంత్రికి మధ్య తీవ్రస్థాయి మనస్పర్ధలు తలెత్తుతున్నాయి. వైఎస్ చెప్పే ప్రతి పేరుకూ ఏదో ఒక అభ్యంతరం చెప్పి, కంట్లో నలుసుగా మారాడు డిఎస్. ఈ పంచాయితీ తీర్చడం వీరప్ప మొయిలీకి చేతకాక, సోనియాకు అప్ప చెప్పేశారు.

-13వ పేజీలో

చతుర్థ వర్థంతి



మా ఇంటి దీపం, మా కంటి వెలుగు, పరోపకారం కోసం
ప్రతి నిత్యం తపించే మానవతావాది, మా జీవితాలకు దిశా నిర్దేశం చేసిన

కీ॥శే॥ మేకపాటి వెంకురెడ్డి గారు

స్వర్గస్తులై తేది 3-8-2008 నాటికి నాలుగు సంవత్సరాలు నిండుతాయి.
మరువలేని మీ మధురస్మృతులు మా మనసుల్లో పదిలం.
చతుర్థ వర్థంతి సందర్భంగా అశ్రునయనాలతో శ్రద్ధాంజలి ఘటిస్తూ...

చతుర్థ వర్థంతి : తేది 3-8-2008 ఆదివారం నెల్లూరు జిల్లా, మర్రిపాడు మండలం, బ్రాహ్మణపల్లిలోని మా స్వగృహమునందు జరుగును.

భార్య
శ్రీమతి మేకపాటి వెంకట సుబ్బమ్మ

కుమారులు - కోడళ్ళు

మేకపాటి రాజమోహన్ రెడ్డి - మణిమంజరి
పార్లమెంటు సభ్యులు, నర్సరావుపేట.

మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి - తులసి
శాసన సభ్యులు, ఉదయగిరి.

మేకపాటి రాజగోపాల్ రెడ్డి - శ్రీదేవి

అల్లుళ్ళు - కుమార్తెలు

బిజివేముల వెంకటసుబ్బారెడ్డి - సరోజనమ్మ

కేసరి సుధాకర్‌రెడ్డి - పరలక్ష్మి

ముని మనుమరాండ్రు - ముని మనుమలు
చి॥ అనన్య, చి॥ సహిత, చి॥ అనిత, చి॥ శ్రీకృష్ణప్రసన్నరెడ్డి

బావమరిది
కన్నప్పరెడ్డి వెంకట సుబ్బారెడ్డి - సరస్వత

మనుమలు :
మేకపాటి గౌతమ్‌రెడ్డి - శ్రీకీర్తి
మేకపాటి విక్రమ్‌రెడ్డి - వైష్ణవి
మేకపాటి పృథ్వీకుమార్‌రెడ్డి - రచిత
అదాల వంశీకృష్ణారెడ్డి - లక్ష్మీరచన (మనుమరాలు)

మనుమలు :
చి॥ మేకపాటి అభినవ్‌రెడ్డి -
చి॥ మేకపాటి అభిషేక్ రెడ్డి -

మనుమలు :
బిజివేముల సురేంద్రనాథ్‌రెడ్డి - నీరజ
బిజివేముల రవీంద్రనాథ రెడ్డి - నందిని
బిజివేముల జితేంద్రనాథ్‌రెడ్డి - కుసుమ
చి॥కేసరి హర్షవర్ధన్‌రెడ్డి
దండు అమరనాథ్‌రెడ్డి - శిల్ప (మనుమరాలు)

కీ॥శే॥ మేకపాటి వెంకురెడ్డి గారు

70 ఏళ్ల క్రితం ఈ వారం

నెల్లూరు పోలీసు ఆఫీసు దొంగతనం

అక్కడ ఇక్కడ గాదు నెల్లూరు పోలీసు ఆఫీసులోనే రూ 2206/-లు దొంగతనం పోయిందటనే, నిన్న!

పోలీసు లంచమును తిరిగి ఇచ్చుట!

తిరువూరులో ఒక వర్తకుడు గిల్టు పోగులు బంగారువని చెప్పి ఒక స్త్రీని మోసము చేసి యిచ్చెను. ఈ మోసాన్ని కనుగొని ఆమె ఒక పోలీసు వారికి తెలుపగా దొంగ వస్తువులు కొనెనని బెదరించి రు1 తీసుకొనెను. ఆమె ఈ

5-8-1938

పేజీలు: 12 వెల: అర్ధణా

విషయం గురించి కాంగ్రెసు వారి ద్వారా రిపోర్టు చేయ ప్రయత్నించు చుండగా, పోలీసుకు యిది తెలిసి ఆమెను బ్రతిమిలాడుకొని రూపాయి వాపు ఇచ్చెనట.

జమీందారుల వినతిపత్రం

బీహారు టెనెన్సీ బిల్లును ప్రతిఘటిస్తూ జమీందారులు 'వైస్రాయికి' గవర్నరుకు వినతి పత్రాన్ని సమర్పించ బోతున్నారు. దీనికి 50 వేల జమీందారులు సంతకాలు గైకొనబడునట.

కాళహస్తి యూనియన్ ఓటర్లకు విజ్ఞప్తి

మన జమీందారులు తోట పైర్లకు రు 30 నుండి 70 వరకున్ను, సంజ శిస్తు రు 10 మొదలు 17 వరకున్ను రైతుల వద్ద దయాదాక్షిణ్యాలు చూపక వసూలు చేయుచున్నారు. రైతులు పడే బాధలు వర్ణనాతీతం. రైతు బృందము లకు మనం ప్రోద్బలమిచ్చుట అత్యవ సరం. కాన మనం చేయవలసినదేమంటే రాబోవు యూనియన్ ఎన్నికలలో జమీం దారులకును, వారి పక్షం వారికిని ఓటి వ్వక ప్రజాపక్షీయులకు, రైతాభిమాను లకు ఓటివ్వవలెనని ప్రార్థన.

పిడికిట్లో ప్రాణాలు

తీవ్రవాదులు మరొకసారి తమ కరకు కసాయితనాన్ని వికృతంగా ప్రదర్శించారు. బెంగుళూరు, అహ్మదాబాద్ నగరా లను స్మశానాలుగా మార్చిపారేశారు. బాంబు మోతలతో దద్దరిల్ల చేశారు. యాభైకి పైగా నిండు ప్రాణాలు హరిం చారు. కొన్ని వందల మందిని ఆస్పత్రుల పాలు చేశారు. మరొకవ్రక్క దేశంలోని అన్ని కీలక నగరాలలో ప్రాణ భయం ప్రేరేపించారు. ఏ నిముషంలో ఎక్కడ మళ్లీ బాంబులు పేలు తాయోనని ఇటు ప్రజలు, అటు పోలీసులు అనుక్షణం భయ పడుతూ బ్రతికే దుస్థితి కల్పించారు.

అమెరికాతో అణు ఒప్పందానికి కేంద్ర ప్రభుత్వం కలం, కాగితం సిద్ధం చేసుకున్న సమయంలో బాంబు పేలుళ్లు జరగడం యాధృచ్ఛికమేమీ కాదు. ఈ రెండు సంఘటనలకు ఖచ్చితమైన లంకె వుంది. అమెరికాతో అణు ఒప్పందం భారత దేశ ముస్లింలకు అంగీకారం కాదన్నది ప్రతిపక్షాల ప్రచారం. పాకిస్తాన్ పాలకులు కూడా ఈ ఒప్పందం భారత ఉప ఖం దంలో అశాంతిని ప్రేరేపిస్తుందని హెచ్చరికలు చేశారు. దీని వల్ల ఇరాన్ వంటి మిత్ర ముస్లిం దేశాలపైకి మనం అకార ణంగా కాలు దువ్వ వలసి వస్తుందన్నది ప్రతిపక్షాల ఆందో ళన అయితే, ఇదే ఒప్పందం వల్ల భారతదేశం అణ్వాయు ధాలను ఇబ్బడి ముబ్బడిగా తయారు చేసుకుంటుందన్నది పాకిస్తాన్ ఆగం. ఈ రెండు ఆందోళనలను మరింత ముమ్మ రం చేయడం, సమాజంలో శాంతిని భగ్నం చేయడం, ప్రజల మధ్య అవిశ్వాసాన్ని, అభద్రతాభావాన్ని పెంపొందింప చేయ డం తీవ్రవాదుల లక్ష్యం.

తీవ్రవాదులిట్లా నగరా లను లక్ష్యంగా చేసుకుని, అమా యకుల ప్రాణాలు తీయడం ఇది మొదలు కాదు; ఇదే ఆఖరు కూడా కాదు. ఇప్పటికి ఎన్ని సార్లో వారు ఆ దారుణానికి ఒడి కట్టారు. హైదరాబాద్, బెంగుళూరు, లక్నో, బొంబాయి, ఢిల్లీ, వారణాసి వంటి నగ రాలన్నిటిలో ఈ ప్రయోగం చేశారు. ప్రతిసారీ బాంబులు పేలిన తర్వాత కానీ, వాటి ఆనవాళ్లు పోలీసుకు తెలియడం లేదు. శవాల గుట్టలు పడిన తర్వాత కానీ ప్రభుత్వాలకు నిద్ర మత్తు వదలడం లేదు. తీవ్రవాదం అనేది మన తల మీద బ్రహ్మ వ్రాసిన వ్రాత వంటిది. ఆ దురదృష్టకర నిజాన్ని మనం అంగీకరించి తీరాలి. చేయవల్సిందల్లా, దాని దుష్ప్రభావాన్ని ఎంత మేర వీలైతే, అంత మేర తగ్గించుకోవడం మాత్రమే. మన దేశంలోని తీవ్రవాదానికి మూలాలు ఇక్కడ లేవు. సరి హద్దులకు ఆవల పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో వున్నాయి. ఆ రెండు దేశాల ప్రభుత్వాలు ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ మన భూభాగంపై నెత్తుటి ఏరులు ప్రవహింప చేయడానికి ప్రయత్నం చేస్తున్నాయి. కొన్ని వేల కిలోమీటర్ల పొడువునా విస్తరించి వున్న సరిహద్దులను కళ్లలో ఒత్తులు వేసుకొని కాపలా కాయడం మానవ మాత్రులకు అసాధ్యం. అందు లోను సరిహద్దులు ఒకే తీరులో లేవు. కొండలు, మంచు పర్వ తాలు, బురద నేలలు, నదులు, సముద్రాలు మీదుగా విస్త రించిన సరిహద్దులవి. తీవ్రవాదులు దేశంలోకి చొరబడ దల్చే ఎక్కడో ఒక దగ్గర ఏదో ఒక సందు దొరికి తీరుతుంది.

మనం చేయగల్గింది, వారి అకృత్యాలు ముందుగానే పసిగట్టి, వీలైనంత మేర వాటి విస్తృతిని తగ్గించుకోవడం. అందుకు సమర్థవంతమైన నిఘా వ్యవస్థ, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు కావాలి. ఇప్పటికి పాతికేళ్ల నుంచి ఈ సమస్యను ఎదుర్కొంటూ వున్నా మన ప్రభుత్వాలు ఈ రెండింటి విష యంలో సరైన శ్రద్ధ చూపక పోవడం నిజమైన సమస్య. తీవ్ర వాదులు సంచరించే ప్రాంతాలు, తల దాచుకునే శిబిరాలపై డేగ కన్ను వేసే నిఘా వ్యవస్థ మనకు లేదు. దాలా రాష్ట్ర ప్రభుత్వాలకు కనీసపాటి ఇంటెలిజెన్స్ విభాగాలు కూడా లేవు. తీవ్రవాద దాడులకు సంబంధించి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ముందస్తు హెచ్చరికల మీద మాత్రమే ఆధార పడుతు న్నారు. అయితే కేంద్ర నిఘా వ్యవస్థ కూడా నామమాత్ర మైనది. అమెరికా, ఇజ్రాయిల్ వంటి దేశాలు నిఘాకు అనుస రించే పద్ధతులు, ఏర్పరచుకున్న వనరులు మనమూ అభివృద్ధి చేసుకోవడం అవసరం.

నగరాల లోపల, జాతీయ రహదారుల వెంబడి పోలీ సులు తరచు వాహనాలను సోదా చేస్తూ వుంటారు. కానీ ఒక్కసారి కూడా ఈ సోదాలలో తీవ్రవాదులను పట్టుకొన్నట్లు, బాంబు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు వినలేదు మనం. దీన్నిబట్టి, ఈ సమస్యపై పోలీసు యంత్రాంగం ఎంత అర్ధ మనస్కుతో పని చేస్తున్నదీ అర్థం చేసుకోవచ్చు. మరొకవ్రక్క బాంబుల తయారీకి వాడే పేలుడు పదార్థాల అమ్మకాలు, కొనుగో ళ్లను నియంత్రించడం ప్రభు త్వాల తరం కావడం లేదు. గని యజమానులు, బావులు త్రవ్వుకునే రైతులు, దీపావళి టపా సులు తయారు చేసే చిరు వ్యాపారస్తులు, కాలువల పనులు చేసే కాంట్రాక్టర్లు ఇట్లా సమాజంలో వివిధ వర్గాల వారికి పేలుడు పదార్థాలతో అవసరం వుంది. వాటిని తయారు చేసే సంస్థలు ప్రభుత్వ నియమాలు, ఆంక్షలను ప్రక్కన పెట్టి వారికి నేరుగా వాటిని సరఫరా చేస్తున్నాయి. అమ్మోనియం నైట్రేట్, పొటాషియం సల్ఫేట్ వంటి రసాయనాలు కానీ, గిలెటిన్ స్టిక్‌లు, ఎలక్ట్రిక్ డిటొనేటర్లు కానీ ఎవరికి ఎన్ని కావాలంటే అన్ని దొరుకుతాయి. వీటి తయారీ, సరఫరా, నిల్వల మీద ప్రభుత్వం కఠినమైన అదుపు పెడితే, తీవ్రవా దుల ఆగడాలు కొంతమేర తగ్గే అవకాశం వుంది. కానీ ఎన్ని చేదు అనుభవాలు ఎదురైనా ప్రభుత్వంలో ఆ కదలిక రావడం లేదు.

ఎప్పుడు ఏ నగరంలో బాంబులు పేలుతాయోననే భయంతో ప్రాణాలు పిడికిట్లో పెట్టుకుని బ్రతక వలసి రావ డం కంటే నరకం వేరొకటి వుండదు. ప్రజలను అంత ఒత్తి డికి గురి చేస్తున్న తీవ్రవాదుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇపుటికైనా అన్ని మార్గాల నుంచి ఒత్తిడి పెంచడం అవసరం.

50 ఏళ్ల క్రితం ఈ వారం

నెల్లూరులో పుట్టపర్తి సత్యసాయిబాబా

అనంతపురం జిల్లాలో చిత్రావతీ నది ఒడ్డున వున్న పుట్టపర్తి గ్రామంలో వెలసి, భక్తులచే సాయిబాబా అవతా రంగా పూజింపబడుతున్న సత్యసాయి బాబాగారు, 28వ తేదీ నుండి నెల్లూరు జిల్లాలో పర్యటిస్తూ, వీనకు వేలు ప్రజ లను ఆకర్షిస్తూ నెల్లూరు, కోవూరు తాలూకాలలోని భక్తుల గృహాలకు పోయి వారి ఆతిథ్యాన్ని స్వీకరిస్తూ, భక్తి మార్గ మును ప్రబోధిస్తూ, తన యోగ ప్రభా వాలచే భక్తులకు యిష్టసిద్ధిని గావిస్తూ ముగ్గులను జేస్తున్నారు. వీరికి ఈ మం

1-8-1958

పేజీలు: 12 వెల: 0-3-0

దలంలో వెంకటగిరి రాజా, రేబాల లక్ష్మీ నరసారెడ్డిగారి బోటి సంపన్నులైన శిష్యులు విశేషంగా వుండడమే గాదు; దర్శన భాగ్యంతో తరించి పోగలమనే మూఢవిశ్వాసం గలిగిన ప్రజలు వీనకు వేలుండడం విశేషం. ఈ జిల్లాలో ఆక స్మికంగా కనుపిస్తున్న ఈ బాబా విభ్యాతి ఆశ్చర్యం కలిగిస్తున్నది. సిల్కు గుడ్డలు తప్ప ధరించకుండడం; మెత్తని ఆస నాల మీద తప్ప కూర్చొనకుండడం; సువాసనలతో గుబాళిస్తుండడం లాంటి బాబా గారి విలాస వంతమైన జీవితం – విజ్ఞానులలో వ్యతిరేక భావాన్ని కలి గిస్తూ, విమర్శలకు గురియౌతున్నది.

ఏ.సికి మంత్రిత్వం భాయం

ఏ.సి సుబ్బారెడ్డిగారి మంత్రి త్వాన్ని గూర్చిన వదంతులు నెల్లూరులో విశేషంగా వ్యాపిస్తున్నవి. ఈ ప్రచార కేంద్రం ఎక్కడున్నదో తెలియదు. ఎన్నో పర్యాయములు వదంతులు వ్యాపించ డమే గాని, కార్యరూపం ధరించక పోవ డంతో, ఆ వార్త అంటేనే వుత్సాహం నశించింది. కాని ఇటీవల సంజీవరెడ్డి – ఏ.సి.రెడ్డి గారల మధ్య వుండిన 'ప్రణయ కలహం' సమసిపోయిందన్న పిదప, తిరుగా ఈ విషయమై వూహా గానాలు ప్రారంభమైనవి.

జస్టిస్ బిఎస్ఎ స్వామి ఆదర్శప్రాయుడు!

ఇటీవల మరణించిన జస్టిస్ బిఎస్ఏ స్వామిగారు బీద కుటుంబంలో జన్మించినా న్యాయవాదిగా మంచి పేరు తెచ్చుకొని న్యాయమూర్తిగా సంచలనాత్మ కమైన తీర్పులిచ్చారు. బడుగు, బలహీన వర్గాల వారికోసం వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేశారు. మన పత్రికను స్థాపించి బలహీన వర్గాల ప్రజ లను చైతన్య పరుస్తూ ప్రజల మనసు లలో చిరస్థాయిగా నిలబడి పోయారు. ఆయన లేరంటే నమ్మలేకున్నాం.

అన్నం దయాకర్‌గౌడ్ నెల్లూరు

ఆర్యవైశ్యులంటే అలుసా?

జిల్లాలో 50 వేల మంది వరకు వైశ్యులున్నారు. వీరిలో ధనవంతులు కొందరే. అత్యధికులు మధ్య, దిగువ తరగతీయులు. ఆరోగ్యరీత్యా, ఆర్థిక పరిస్థితిరీత్యా వీరు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. కనీస చదువులు చదివించుకోలేని వారు ఎందరో? వైశ్యులు ఎవరి దగ్గరకు వెళ్లి సమస్యలు, ఇబ్బందులు చెబితే మీకేమి? వైశ్యులు ఎలాగైనా బతుకుతారని హేళనగా మాట్లాడుతున్నారు. ఎన్నికలపుడు ఓట్ల కోసం వైశ్యులకు నమస్కారాలు చేస్తారు. భుజాలపై చేతులు వేస్తారు. ఆ తర్వాత మరచిపోతారు. జిల్లాకు పేరు మార్చారు కానీ కొత్తపేరు పిలు వరు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ వైశ్యులకు అనువర్తించేలా రాజశేఖర్‌రెడ్డి చర్యలు తీసుకోవాలి. రేపటి ఎన్నికల్లో జిల్లాలో రెండు అసెంబ్లీ సీట్లు ఆర్యవైశ్యులకు కేటాయించాలి.

ముదిగొండ శ్రీనివాసులు ఆస్పవల్లి

కొత్త సీసాలో పాత సారా కాకూడదు!

మెగాస్టార్ చిరంజీవి స్థాపించ బోయే పార్టీలో కొత్తవారికి స్థానం కల్పించినప్పుడే చిరంజీవిగారి ఆశయ సాధన, ప్రజల ఆకాంక్షలు నెరవేరు తాయి. బంధుప్రీతి, అవినీతి అక్రమార్జన లకు అడ్డుకట్టలు వేయడానికి మలిమెట్టు కాగలదు. స్వంత పార్టీలో టిక్కెట్ దొర కదేమోనని భావించే ఊసరవెల్లులను, కప్పదాటుదారులెవరినీ తమదరికి చేర

జనవాణి

నివ్వవద్దని చిరంజీవిగారికి చిరు సలహా. అటువంటి వారిని తమ పార్టీలోకి స్వాగ తిస్తే కొత్త సీసాలో పాతసారా అన్న సామెతను తలపిస్తుందే తప్ప చిరంజీవి గారు ఆశించిన లక్ష్యం నెరవేరదనేది జగమెరిగిన సత్యం. కొత్త వారికి టిక్కెట్లు కేటాయించి వారు గెల్చినప్పుడే చిరంజీవి గారి ప్రభావం తేట తెల్లమవుతుంది.

ఆశం సుధాకర్‌రావు విద్యానగర్

సోమశిల జలాల తరలింపు తగదు!

నాలుగు టిఎంసిల సోమశిల జలాలను అనంతపురం, కడప జిల్లా లకు మళ్లించను జి.వో.నెం.130ను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ డెడ్ స్టోరేజి నీటి మళ్లింపు సాంకేతికంగా వీలుపడదు. జలాశయంలో లైవ్‌స్టోరేజి అడుగు భాగాన గ్రావిటి ఫ్లోకు వీలుప డని మిగులు నీటి నిలువను డెడ్‌స్టోరేజి అంటారు. లైవ్‌స్టోరేజి జలాశయంలో ఇంకినపుడు మాత్రమే అడుగు జలం డెడ్‌స్టోరేజి అవుతుంది. కాని లైవ్ స్టోరేజి ఉన్నపుడు డెడ్ స్టోరేజి డెడ్డే. లైవ్ స్టోరేజి నుండి డెడ్ స్టోరేజిని తీయడం అత్యంత పేలవమైన విష యమే కాకుండా అర్థం లేని అంశం.

వాస్తు రామచంద్ర నెల్లూరు

తిరుమల దేవస్థానం బకాయిలు విచిత్రం

తిరుమల తిరుపతి దేవస్థానానికి ప్రపంచ వ్యాప్త ప్రాచుర్యం వుంది. వెంకటేశ్వరస్వామిని ఒకసారి దర్శించి తమ జన్మ ధన్యమైపోయిందని భావించే వారు కోకొల్లలు. అటువంటి ఆలయ పాలన అధ్వాన్నంగా తయారవుతున్నది. తిరుమలలో భక్తుల కేశఖండనపై వచ్చిన ఆదాయంపై చెల్లించ వలసిన 19 కోట్ల రూపాయల పన్నును ప్రభు త్వానికి చెల్లించలేదని విజిలెన్స్ శాఖ నివేదికనిచ్చింది. ఇదంతా చూస్తుంటే తిరుమల తిరుపతి దేవస్థానంలో పాలనా ప్రక్షాళన పూర్తిగా అవసర మేమో? పాలక, పరిపాలనా వర్గం కేవలం ప్రచార, ప్రసార ఆర్భాటానికి ప్రాముఖ్యత నిస్తున్నట్లుంది. ఈ ధోరణి మారాలి.

ప్రొ॥నాగరాజారావు హైదరాబాద్

నెల్లూరు ముచ్చట్లు

రాజేంద్ర రాజీనామా చేయాల్సింది ఏ పార్టీకి?

స్వర్గీయ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి రెండవ కుమారుడు నల్లపరెడ్డి రాజేంద్రకుమార్‌రెడ్డి తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేశాడు. ఆయన దృష్టి చిరం జీవి మీదకు మళ్లినట్లుంది. అయితే ఒక్కటే సందేహం – ఆయన రాజీనామా చేయవలసింది ఏ పార్టీకి – అని. కొంతకాలం క్రితం ఆయన ఎవరికీ చెప్పకుండా, ఎవరి అనుమతి కోరకుండా, అల్లూరు వెళ్లి, ఎమ్మెల్యే కాటం రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ఇంటిలో కూర్చుని, తాను కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటన చేశాడు. ఇప్పుడేమో తెలుగుదేశానికి రాజీనామా అంటున్నాడు. తాను కాంగ్రెస్‌లో వున్నానన్న సంగతి మరచిపోయి, పొరపాటున తెలుగుదేశానికి రాజీనామా చేశాడా, లేక మధ్యలో ఎప్పుడైనా సైగ్గా తెలుగుదేశంలో చేరాడా అన్నది వివరించి చెప్తే బాగుంటుందేమో?

యూరప్‌కు ఆదాల

సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి యూరప్ ఖండంలో పర్యటనకు కుటుంబ సమేతంగా బయలుదేరి వెళ్లారు. ఐదారు తేదీల్లో నెల్లూరుకు రావచ్చు.

రేషన్ కార్డులు- కూపన్ల గందరగోళం

కొత్త రేషన్ కార్డుల జారీ, పాత కార్డులకు కూపన్ల పంపిణీ చేసే కార్యక్రమం నెల్లూరు నగరంలో గందరగోళంగా తయారయ్యింది. కొత్త రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం ఆదాయ పరిగుతో సమానంగా వుంటుంది. ఆమెను అనుసరించి జనం వద్దకు వెళ్లడానికి ప్రయత్నించిన వివేకానందరెడ్డి, ఆపరుగు అందుకోలేక, వున్నట్లుండి బోర్లా పడిపోయాడు. మోకాలి దగ్గర ప్యాంటు చీలిపోయి, చర్మం చీరుక పోయింది. పక్కనే వున్న ఎమ్మెల్యేలు ఆయన్ను లేపి, సేదదీర్చారు.

కార్పొరేషన్ ఉపఎన్నికలలో కాంగ్రెస్, టిడిపి సంధి?

నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్‌కు త్వరలో ఉప ఎన్నిక జరగబోతున్నది. అక్కడ కాంగ్రెస్ కార్పొరేటర్‌గా వుండిన పోలుబోయిన సుధాకర్ మరణంతో ఖాళీ అయిన స్థానం ఇది. ఈ స్థానంలో పోటీ పెట్టకుండా తమకు ఏకగ్రీవంగా వదలి వెయ్యాలని ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి టిడిపి నేతలను కోరాడట. అందుకు తగిన మూల్యం చెల్లిస్తామని కూడా చెప్పాడట. ఇప్పుడక్కడ ఉపఎన్నిక జరిగితే ఆయనకు చాలా ఇబ్బంది. గెలిస్తే పర్వాలేదు. కానీ పొరపాటున ఓడితే, ఎమ్మెల్యే మీద జనంలో వున్న వ్యతిరేకత వల్లనే ఓడి పోయాడనే ప్రచారం జరుగుతుంది. శాసనసభ ఎన్నికల ముందు అది ఎంత మాత్రం మంచిది కాదు. దానితో టిడిపికి చెందిన కొందరు సీనియర్ నేతలతో బేరం పెట్టాడట. పోటీ లేకుండా వదలి వేస్తే పెద్ద మొత్తంలో డబ్బుతోపాటు, వారి పనీ పాట కూడా చేసి పెడతానని చెప్పాడట. ఆ ప్రలోభానికి లోనైన టిడిపి నగర నేతలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మీద ఒత్తిడి తెస్తున్నారు, పోటీ లేకుండా వదలి వేయమని. అయితే క్రింద స్థాయి కార్యకర్తలలో మాత్రం దీని మీద చాలా అసంతృప్తి వుంది. గెలిచే అవకాశం వున్న కార్పొరేటర్ పదవిని వృధాగా ఎమ్మెల్యేకి ధార పోయడం పార్టీ పీక పిసికి చంపడమే అని బాధ పడుతున్నారు వారు. కానీ టిడిపి నగర నేతలంతా నపుంసక జాతికి చెందినవారు. సోగ్గా చొక్కావేసుకుని తిరగడం తప్ప, రాజకీయ పోరాటాలకు పనికి రాని వారు. అధికార పార్టీ అనుగ్రహం కోసం వెంపర్లాడడం వారి నైజం. చంద్రమోహన్‌రెడ్డి వారి ఒత్తిడికి లొంగుతాడా లేక కార్యకర్తల మనోభావాలను అనుసరించి వెళ్తాడా అన్నది వేచి చూడాలి.

బోల్తాపడిన వివేకా

సోనియాగాంధీ నెల్లూరు పర్యటనలో ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డికి ఫ్లేదు అనుభవం ఎదురైంది. ఎసిస్టేడియంలో బహిరంగ సభ ముగిసిన తర్వాత, సోనియాగాంధీ వేదిక దిగి, జనం వద్దకు వెళ్లారు. ఆమె నడక పరుగుతో సమానంగా వుంటుంది. ఆమెను అనుసరించి జనం వద్దకు వెళ్లడానికి ప్రయత్నించిన వివేకానందరెడ్డి, ఆపరుగు అందుకోలేక, వున్నట్లుండి బోర్లా పడిపోయాడు. మోకాలి దగ్గర ప్యాంటు చీలిపోయి, చర్మం చీరుక పోయింది. పక్కనే వున్న ఎమ్మెల్యేలు ఆయన్ను లేపి, సేదదీర్చారు.

బంగారం స్పెషల్ ఆఫర్
BIS 916 హాల్‌మార్క్
బంగారు ఆభరణములపై
సవరకు రూ.400/- తగ్గింపు.
గ్రాముకు రూ.50/- తగ్గింపు.
డైమండ్స్‌పై 10% తగ్గింపు.
గోల్డ్ ప్యాలస్
పోలీస్ కవాతు ఎదురుగా,
జిల్లా పరిషత్ ఆఫీసు సెంటర్,
ఆచారివీధి, నెల్లూరు.
ఫోన్: 2331133, 2327611

యూరప్‌కు ఆదాల

సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి యూరప్ ఖండంలో పర్యటనకు కుటుంబ సమేతంగా బయలుదేరి వెళ్లారు. ఐదారు తేదీల్లో నెల్లూరుకు రావచ్చు.

రేషన్ కార్డులు- కూపన్ల గందరగోళం

కొత్త రేషన్ కార్డుల జారీ, పాత కార్డులకు కూపన్ల పంపిణీ చేసే కార్యక్రమం నెల్లూరు నగరంలో గందరగోళంగా తయారయ్యింది. కొత్త రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం ఆదాయ పరిమితి పెంచింది. దీంతో నగరంలో 90 శాతం మంది తెల్లరేషన్ కార్డులు పొందే అర్హత సంపాదించారు. కానీ దీని తాలూకు దరఖాస్తులు, వాటి పరిశీలన, అనంతరం చేపట్టే ఫోటో వీడియో గ్రఫీ పజిల్‌గా తయారయ్యింది. ఏ ఏ ప్రాంతం వారు ఎక్కడకు వెళ్తే ఐరిష్ కెమెరాలలో కనుబొమ్మలు చిత్రీకరిస్తారో తెలియని గందరగోళం నెలకొని వుంది.

దీనికితోడు నగరంలోని పాత రేషన్ కార్డుదారులకు కూపన్లు పంచే కార్యక్రమం ఈ వారంలోనే మొదలెట్టారు. తెల్లకార్డు కల్గినవారికి బియ్యం, కిరోసిన్, చక్కెర, పామోలిన్, కందిపప్పు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో వీటికోసం జనం ఈ కూపన్లు ఇస్తామన్న స్టాళ్లకు వెళ్లి నిరీక్షించాల్సి వస్తుంది. ఈ కూపన్ల పంపిణీకి ఇంత హంగామా అవసరం లేదు. డీలర్ల వద్ద ఇస్తే సులభంగా ప్రజలకు చేరుతాయి. కానీ రెవిన్యూ అధికారులకు డీలర్ల మీద నమ్మకం లేదు. వీరు సరిగ్గా పంచలేరు. మొత్తం మీద కొత్త డిఆర్వో, కొత్త ఆర్డీఓ, కొత్త ఎమ్మార్వోలు నెల్లూరు మీద త్వరగా అవగాహన పెంచుకొంటే జనానికి తిప్పలు తప్పుతాయి.

కలెక్టరేట్ ముస్తాబయ్యేదెప్పటికి?

నెల్లూరు కలెక్టర్ కార్యాలయం కట్టి నూరేళ్లకు పైగా అయ్యింది. పాత కట్టడం చెక్కుచెదరకుండా వున్నా కొత్తగా వచ్చే అధికారులు మనసుల్లో కోరికల మేరకు సొబగులు దిద్దక తప్పడం లేదు. ఈ పని మొదలై మూడు నెలలయ్యింది. ఇప్పటివరకు పూర్తి కాలేదు. ఇంకా ఎన్నాళ్లు చేస్తారో? కలెక్టరేట్ కదా ఎవరూ ప్రశ్నించరని ధైర్యం.

జిల్లాలో రెడ్ అలర్ట్

బెంగుళూరు, అహ్మదాబాద్‌లో వరుస బాంబుపేలుళ్ల నేపథ్యంలో నెల్లూరు పోలీసులు అప్రమత్తమయ్యారు. జిల్లా అంతటా రెడ్ అలర్ట్ ప్రకటించారు. రైల్వేస్టేషన్లు, బస్టాండ్‌లు, ప్రార్థనా మందిరాల వద్ద బాంబుస్క్వాడ్ పోలీసులు మూడు బృందాలుగా వీడి ఈ తనిఖీలు నిర్వహిస్తున్నారు.

నెల్లూరులో ఎసిబి డిజి

అవినీతి నిరోధక శాఖ డైరక్టర్ జనరల్ గిరీష్‌కుమార్ 29వ తేదీ నెల్లూరు వచ్చారు. ఎసిబి కార్యాలయంలో అధికారులతో సమీక్ష జరిపారు. అవినీతి అధికారులపై కేసులు నమోదు చేయడంలో రాష్ట్రంలోనే నెల్లూరు ప్రథమస్థానంలో వుందని చెప్పారు. దీనికి కారకులైన డిఎస్పీ చౌదరి, ఆయన సిబ్బందిని అభినందించారు.

కసుమూరు మస్తానయ్య సేవలో చిన్నారెడ్డి!

రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి జి.చిన్నారెడ్డి 29వ తేదీ నెల్లూరు వచ్చారు. కసుమూరు మస్తానయ్య దర్గాకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇక్కడి హైస్కూలులో పిల్లలకు బట్టలు పంపిణీ చేశారు. సాయంత్రం కృష్ణపట్నం పోర్టును సందర్శించారు. మొక్కు ఉండడం వల్ల చిన్నారెడ్డి కసుమూరు మస్తానయ్య దర్గా సందర్శనకు వచ్చారు.

పెన్నలో దూకి మహిళ ఆత్మహత్య

కుటుంబ కలహాల కారణంగా ఓ వివాహిత పెన్నానదిలో దూకి ఆత్మహత్య చేసుకొంది. నెల్లూరు రామకోటయ్యనగర్‌కు చెందిన సుగుణ(26)ను ఆమె భర్త వెంకటేశ్వర్లు మద్యం సేవించి వచ్చి హింసించేవాడట. దీన్ని భరించలేక సుగుణ, పెన్నమ్మ పాత్తిళ్లలో చేరింది.

లేక్‌వ్యూకాలనీలో దొంగతనం

నెల్లూరులో పోలీసులు రెడ్ అలర్ట్ ప్రకటించినా, నగరంలో కొంటర్ ఇంటలిజెన్స్‌లు పనిచేస్తున్నా దొంగల ఆచూకీ మాత్రం తీయలేకున్నారు. పొదలకూరురోడ్డు లేక్‌వ్యూకాలనీ నాల్గవ



నెల్లూరు సిపిఆర్ కళ్యాణ మండపంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సింహపురి ప్రిస్టేజ్ రియల్ ఎస్టేట్ బ్రోచర్‌ను విడుదల చేస్తున్న కోవూరు ఎమ్మెల్యే శ్రీనివాసులురెడ్డి, నటి కామ్న, విజయకుమార్‌రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే లక్ష్మయ్యనాయుడు, సురేష్‌రెడ్డి, వెంచర్ అధినేత శ్రీనివాసులురెడ్డి వున్నారు.

వీధిలోని రిటైర్డ్ హెడ్‌కానిస్టేబుల్ పి.ఆంజనేయులు ఇంట్లో 28వ తేదీ రాత్రి దొంగలు పడ్డారు. మూడు లక్షల రూపాయలు ఖరీదు చేసే బంగారు, వెండి వస్తువులతోపాటు కొంత నగదును దోచుకెళ్లారు. ఆంజనేయులు కుటుంబ సమేతంగా జొన్నవాడ కామాక్షమ్మ దర్శనానికి వెళ్లారు. ఇది గమనించిన దొంగలు తమ పని తాము నిశ్శబ్దంగా చేసుకొని వెళ్లారు. తమ శాఖలో పనిచేసిన మాజీ ఉద్యోగి ఇంట్లో పడిన దొంగలనైనా పోలీసులు పట్టుకొంటే బాగుంటుంది.

రిటైర్డ్ హెడ్‌మాస్టర్ ఆత్మహత్య

నెల్లూరు రాధా థియేటర్ సమీపంలోని లాడ్జిలో 27వ తేదీ రిటైర్డ్ హెడ్‌మాస్టర్ రామస్వామి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకొన్నాడు. మర్రిపాడు మండలం నందవరం గ్రామానికి చెందిన ఈయన కొంతకాలంగా భార్యాపిల్లలతో విభేదించి ఈ లాడ్జిలోనే వుంటున్నాడు.

టపాసుల దుకాణాల తనిఖీలో ఎస్పీ!

క్రిందిస్థాయి సిబ్బంది లాలూచీ తనం తన మెడకు ఎక్కడ చుట్టుకుంటుందోనన్న భయంతోనేమో ఎస్పీ మల్లారెడ్డి 29వ తేదీ నెల్లూరు చిన్నబజారు, పెద్దబజారుల్లో టపాసులు పెద్ద ఎత్తున నిల్వచేసిన షాపులను స్వయంగా వెళ్లి పరిశీలించారు. టపాసులు నిల్వవుంచిన పెద్ద వ్యాపారులు స్వాములు, బాలచంద్రయ్యలను ఎస్పీ మందలించారు. పనిలోపనిగా పన్‌టౌన్ కొత్త ఎస్ఐ కిషోర్ బాబును జాగ్రత్తగా వుండమని హెచ్చరించారు. పొర్లుకట్ట ప్రాంతంలో అక్రమ బాణసంచా తయారీ కేంద్రాన్ని ఎస్పీ మూయించారు.

పేలుడు పదార్థాల వ్యవహారం మాదిరి ఎస్పీ మల్లారెడ్డి స్వయంగా క్షేత్ర స్థాయి పరిశీలనకు వస్తే నగరంలో పోలీసుల అండతో సాగుతున్న దొంగ వ్యాపారాలన్నీ బయట పడతాయి.

బ్రాందీషాపును ధ్వంసం చేసిన మహిళలు

నెల్లూరు జ్యోతినగర్‌లోని వెంకటేష్ బ్రాందీషాపును ఈ ప్రాంత మహిళలు 29వ తేదీ ధ్వంసం చేశారు. ఈ బ్రాందీషాపు గేటును నివాస ప్రాంతాల వైపు తెరవడంతో ఆగ్రహించిన మహిళలు ఈ ధ్వంస రచనకు పూనుకొన్నారు. ప్రభుత్వానికి ఆదాయమొస్తే చాలు ఎక్కడైనా బ్రాందీషాపు పెట్టుకోను లైసెన్స్ ఇచ్చే రోజులివి.

ఇందుకూరు పేట ఎస్ఐపై చర్యలు

ఇందుకూరుపేట మండలం లేబూరు మజరా నాగరాజు తోపులో బాణసంచా పేలి నలుగురి మృతికి కారణమైన ఘటన ఎస్ఐ మెడకు చుట్టుకొంది. అక్రమ బాణసంచా తయారీని ఎస్ఐ అడ్డుకొని వుంటే ఈ ప్రమాదం జరిగేది కాదని గుంటూరు రేంజ్ డిఐజి జయరామిరెడ్డి అభిప్రాయపడి ఎస్ఐపై చర్యలు తీసుకోమని ఎస్పీ మల్లారెడ్డిని ఆదేశించినట్లు తెలిసింది.

తొరవ 14వ పేజీలో

శుభాభినందనలు



గౌ॥ శ్రీ బీద రవిచంద్ర

రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షునిగా ఎంపికైన
శ్రీ బీద రవిచంద్ర గారికి
శుభాభినందనాలు.

మోడం కోటారెడ్డి
మోడం సురేష్‌కుమార్‌రెడ్డి
మోడం రమేష్‌కుమార్‌రెడ్డి
మోడం ప్రద్యుమ్న కుమార్‌రెడ్డి
పడుగుపాడు

ఊళ్లకు ఊళ్లే అమ్మి సొమ్ము చేసుకోబోతున్నారు

సముద్ర తీరం నుంచి చిల్లకూరు వరకు 12వేల ఎకరాల పారిశ్రామిక వాడ

విందుకు పిలిచి, ఆకు వరచి, అన్నం వడ్డించి, కూరానారా పెట్టి, తీరా తినబోయేటప్పుడు పళ్ళెం లాగేయడం ఎంత దారుణం? సమాజంలో అటు వంటి హీనులు కూడా వుంటారా అని పిస్తుంది, ఆ మాట వింటే. కానీ కృష్ణ



జిల్లాకు అందనంత పెద్దవాడై పోయాడు పెద్దాయన.

పట్నం ఓడరేవు పరిసర గ్రామాల రైతులతో రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి క్రూరమైన ఆట ఆడబోతుంది.

కృష్ణపట్నంలో ఓడరేవు రావడం వల్ల చుట్టు ప్రక్కల గ్రామాలు వేగంగా




మంత్రి పదవితో నోటికి తాళం

అభివృద్ధి చెందుతాయని అందరూ ఆశ పడ్డారు. ప్రభుత్వ పెద్దలు చెప్పింది కూడా అదే. ఓడరేవుతోపాటు లెక్కలే నన్ని పరిశ్రమలు వస్తున్నాయని ఆశ పెట్టారు. అవి నిర్మాణం పూర్తి చేసు కుంటే నెల్లూరు మహానగరమై పోతుం దని అరచేతిలో స్వర్గం చూపించారు. విద్యుత్ ప్రాజెక్టులకు శంఖుస్థాపనలు చేశారు. వీటన్నింటి ఫలితంగా రేవుకు అటు ఇటు పది పదిహేను కిలోమీటర్ల దూరం భూముల ధరలు ఆకాశానికి ఎగిశాయి. లక్ష కూడా పలకని భూములు కోట్ల రూపాయల విలువ సంతరించు కొన్నాయి. ఆ ధరలు చూసి తమ భూముల విలువ లెక్కించుకుని, తమ జీవితాలకు వెలుగు వచ్చిందని సంతోష పడుతున్నారు గ్రామీణ రైతాంగం. ప్రజల ఆశలను, ఆకాంక్షలను, భవిష్యత్తు అం చనాలను అంత వున్నత స్థానానికి పెంచి, ఒక్కసారిగా పాతాళానికి పద దోయ బోతున్నది రాష్ట్ర ప్రభుత్వం.

కృష్ణపట్నం ఓడరేవుకు దక్షిణంగా, సముద్రతీరం నుంచి చిల్లకూరు వరకు 12వేల ఎకరాల విస్తీర్ణంలో ఒక బృహ త్తర ఎస్ఇజడ్ ఏర్పాటు చేసుకోవడానికి కొందరు పారిశ్రామికులకు అనుమతి ఇవ్వబోతున్నారు. అత్యంత దుర్మార్గ మైన, అత్యంత క్రూరమైన, అత్యంత దారుణమైన, అత్యంత కసాయితనంతో కూడిన ప్రతిపాదన ఇది. ఈ పారిశ్రా మికుల వద్ద ఎటువంటి ప్రతిపాదనలూ లేవు. ఏ పరిశ్రమలు పెట్టాలా అన్న ఆలోచన కూడా చేయలేదు. ఒకవేళ పెడితే, వాటికి ఇక్కడ వున్న వనరులే మిటో తెలియదు; అంత విస్తారమైన ప్రాంతంలో పరిశ్రమలు పెట్టడానికి ఆర్థిక సదుపాయం ఎవరిస్తున్నారో తెలి యదు. కానీ ప్రభుత్వం మాత్రం భూమి పందారం చేస్తున్నది. రైతుల నోట మట్టి కొడుతున్నది.

దక్షిణం వైపు, ఇప్పటికే ఒకటికి మూడు విద్యుత్ కేంద్రాలకు అనుమతి ఇచ్చారు. కృష్ణపట్నం ఓడరేవు కంపెనీ తరపున ఒక కంటైనర్ ప్రాంగణం, ఉప్పు నీటిని మంచి నీటిగా మార్చే కేంద్రం, విద్యుత్ ప్రాజెక్టు బొగ్గు నిలువ చేసుకోవడానికి స్థలం ఇచ్చారు. వీట న్నింటి వల్ల తమ్మినపట్నం, గుమ్మళ్లదిబ్బ వంటి గ్రామాల భూములన్నీ పూర్తిగా హరించుకుని పోయాయి. తీరంలో పరి శ్రమలు తప్ప, గ్రామాలు కానీ, మత్స్య



స్వర్ణభారత్ చల్లగుంటే చాలుననుకొంటున్నారు.

వరగలి, మోమిడి, బల్లవోలు తదితర గ్రామాలలో ప్రభుత్వానికి చెందిన భూములు విస్తారంగా వున్నాయి. ఆ ప్రాంతంలోని భూస్వాములు లాండ్ సీలింగ్ చట్టం వచ్చినప్పుడు ఎందుకూ



రాజకీయాలతో నాకేమిటి సంబంధం?

పనికిరాని ఇసుక దిబ్బలన్నింటినీ ప్రభుత్వ పరం చేశారు. వాటి విస్తీర్ణం దాదాపు మూడు వేల ఎకరాల వరకు వుంది.

పూర్తిగా ప్రభుత్వ భూములు కాబట్టి ఎవరి అభ్యంతరమూ వుండదని ప్రభుత్వ అంచనా. అయితే అది తప్పుడు అభిప్రాయం. ఈ ఇసుక దిబ్బలు సుసంపన్నమైన సిలికా ఇసుక గనులని గుర్తింది, మైనింగ్ శాఖ చాలా మందికి లైసెన్సులు ఇచ్చింది. కొన్ని దరఖాస్తు లను పెండింగ్‌లో పెట్టి వుంది. మాజీ క్రితం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, కొత్తగా ఎవరికీ సిలికా గని లైసెన్స్ ఇవ్వరాదని అనధికార ఆంక్ష పెట్టారు. వందలాది కోట్ల రూపాయల సిలికా ఇసుక అంత టినీ, పనికిరాని ప్రభుత్వ భూమి క్రింద చూపించి, తమ అంతేవాసులైన పారి శ్రామికులకు ధారాదత్తం చేస్తున్నారు.

రెండవ దశలో కొత్తపట్నం, సిద్ధ వరం, కర్లపూడి, తూర్పు కనుపూరు, వేళ్లపాళెం అనే ఐదు గ్రామాలలోని రైతుల భూములు సేకరిస్తారట. ఇందు కోసం రెవిన్యూ అధికారులు ఇప్పటికే రంగంలోకి దిగేశారు. ఈ గ్రామాలలో ఏ సర్వే నెంబరులో ఎంత భూమి వుంది, ఎవరి అనుభవంలో వుంది, వాటిలో వున్న చెట్లు పుట్టలేమిటి, కట్ట డాల విలువ ఎంత తదితర వివరాలను సేకరిస్తున్నారు. సర్వే పూర్తికాగానే, మూడు వేల ఎకరాల వరకు ఒక బిట్‌గా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, పారిశ్రామికులకు అప్పు చెప్తారు. తమ గ్రామాలలో సర్వే ఎందుకు జరుగుతు న్నదో ఆ ఐదు గ్రామాల ప్రజలకు అర్థం కావడం లేదు. వారికి ఏ అధికారీ నిజం చెప్పడం లేదు. ఇక మిగిలింది మూడవ దశ. ఇందులో మొత్తం ఆరు వేల ఎకరాలు సేకరిస్తారు. దాదాపు చిల్లకూరు మండల కేంద్రం వరకు వుం టుందట భూసేకరణ. అంటే జాతీయ రహదారి నుంచి సముద్రతీరం వరకు మొత్తం భూమిని పారిశ్రామికులకు అప్పజెప్పే ప్రయత్నం జరుగుతుందన్న మాట.

రైతులకు మూడు రాజులకు ఐదు

తమ్మినపట్నం, గుమ్మళ్లదిబ్బ గ్రామాలలో భూసేకరణ జరిపినప్పుడు, అక్కడి రైతులకు కేవలం మూడు లక్షల రూపాయల లెక్కన పరిహారం చెల్లిం చింది ప్రభుత్వం. రెండేళ్ల క్రితం ఆ గ్రామాలకు ఇది మంచి ధరక్రిందే లెక్క. అందువల్ల కొద్దిశాతం రైతులు తప్ప, తతిమా వారంతా ఆ పరిహారం తీసు కొని భూములు అప్పజెప్పారు. రెవిన్యూ అధికారులు వారి మీద తీవ్ర వత్తిడి తేవడం కూడా జరిగింది. మీకు ఇష్టం వుంటే మూడు లక్షలు తీసుకోండి, లేకుంటే ఎకరానికి ఒకటిన్నర లక్ష మాత్రమే చెల్లించి, ఆ సొమ్ము కోర్టులో కట్టి, మీ భూములన్నీ దౌర్జన్యంగా తీసుకొంటామని బెదిరించారు రెవిన్యూ అధికారులు. ప్రభుత్వంతో పేచీ ఎందు కని రైతులే సర్దుకుపోయారు. అది ఇష్టంలేని కొందరు మాత్రం పరిహారం తీసుకోకుండా కోర్టులో దావాలు వేసి వున్నారు.

ఓడరేవుకు దక్షిణంగా వేలూరు కృష్ణపట్నం తదితర గ్రామాలలో జరిపిన భూసేకరణకు మాత్రం 7 లక్షల 50వేల రూపాయలు చెల్లించింది ప్రభుత్వం.



ఢిల్లీ గద్దెకు నెల్లూరు బహుదూరం!

తెలుగుదేశం నేత సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో రైతులను రెచ్చగొట్టి, ఆందోళన జరపడంతో ఆ ధరకు పెంచారు అధికారులు.

దక్షిణం వైపు గతంలో ఇచ్చింది



ఒంటరితనంతో నిర్వేదం.

మూడు లక్షలు కాబట్టి, ఇప్పుడు కూడా అంతే పరిహారం అని నిర్ణయించారు రెవిన్యూ అధికారులు. కానీ అప్పటికీ, ఇప్పటికీ ఇక్కడి భూములు ధరలలో చాలా వ్యత్యాసం వచ్చింది. ఎకరా



కామ్రేడ్లకు మాట పెగలకుంటే ఎలా?

ముప్పై నుంచి యాభై లక్షల వరకు ధర పెరిగింది. అంత ధరకు కొనే వారున్న ప్పుడు కేవలం మూడు లక్షలు చేతిలో పెట్టి, భూములు పెరుక్కోవడం ప్రభుత్వ గూండాగిరి అవుతుందే తప్ప, ప్రజల

కొరవ 14వ పేజీలో



B.Tech., MBBS., BDS., MCA, MBA
ప్రఖ్యాతిగాంచిన మెడికల్, డెంటల్ కాలేజీల నందు అతి తక్కువ డొనేషన్స్‌తో అడ్మిషన్స్
CARE EDUCATIONAL CONSULTANCY
Caring for you....always
92464 28028
92469 28028
92464 88688
VRC CENTRE, NELLORE

సర్వ 'భక్ష' అభియాన్!

" సదాశయంతో ఏర్పాటు చేసిన సర్వ శిక్షా అభియాన్ (రాజీవ్ విద్యామిషన్) సంస్థ అవినీతి అక్రమాలకు నెలవయ్యింది. ఎంత మేర ఈ సంస్థలో స్వాహా జరిగిందనేది ఆడిట్ జరగకపోవడంతో బహిర్గతం కావడం లేదు. "



ఈ కంప్యూటర్ల కొనుగోళ్లకే కోట్లు వెచ్చించారు.



అవినీతికి నెలవైన నెల్లూరు సర్వశిక్షా అభియాన్ కార్యాలయం.

ప్రభుత్వ శాఖలంటేనే అవినీతి నిలయాలనే పేరుంది. ప్రభుత్వం కోట్ల రూపాయలు నిధులు కేటాయించి కార్యక్రమాలను అమలు చేయమంటే వాటికి కాకి లెక్కలు రాసి స్వాహా చేయడం పరిపాటి. అయితే ప్రభుత్వ శాఖలపై ఉన్నతస్థాయి అధికారుల పర్యవేక్షణ లోపించడం కూడా అవినీతి అధికారులు, సిబ్బందికి బాగా కలిసి వస్తుంది. ప్రభుత్వం వివిధ కార్యక్రమాల అమలు కోసం నిధులు కేటాయించి, నిధులు దుర్వినియోగం కాకుండా నిబంధనలు కూడా విధిస్తుంటుంది. ప్రభుత్వం ఎన్ని కట్టుదిట్టాలు చేసినా వాటిని ఏమాత్రం ఖాతరు చేయకుండా అవినీతి, అక్రమాలకు రాజమార్గాలు వెతుక్కొంటున్నారు అధికారులు.

సర్వశిక్షా అభియాన్(రాజీవ్ విద్యా మిషన్)లో గతంలో రాష్ట్రవ్యాప్తంగా కోట్ల రూపాయల కుంభకోణం బయటపడింది. ఈ కుంభకోణానికి బాధ్యులైన అసలు సూత్రధారులపైన ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కేవలం ఒకరిద్దరు అధికారులపై మాత్రమే సస్పెన్షన్ వేటు పడింది. జిల్లాలో కూడా లక్షలాది రూపాయలు నిధులు దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు కూడా వచ్చాయి. అయితే ప్రభుత్వపరంగా నిధుల దుర్వినియోగం గురించి విచారణకు ఆదేశించక పోవడంతో అధికారులు, సిబ్బంది బయటపడిపోయారు.

సర్వశిక్షా అభియాన్ ద్వారా పాఠశాలలను అందుబాటులోకి తీసుకు రావడం, పిల్లలందరినీ పాఠశాలల్లోగానీ, బ్రిడ్జి పాఠశాలల్లోగానీ చేర్పించి, బడి బయట వున్న పిల్లలను పాఠశాలలకు వచ్చే విధంగా చేయడం దీని ప్రధాన లక్ష్యం.

భవిష్యత్తుకు అవసరమైన విద్యకు ప్రాధాన్యతనిస్తూ సంతృప్తికరమైన విద్యపై దృష్టి కేంద్రీకరించడం, సాంఘిక అసమానతలను తొలగించి బాలబాలికలందరికీ 2010 సంవత్సరం నాటికి ప్రాథమికోన్నత విద్యనందించి సంపూర్ణంగా ఉత్తీర్ణత సాధించాలనే సంకల్పంతో సర్వశిక్షా అభియాన్ ఏర్పాటు చేయడం జరిగింది.

బడిబాట కార్యక్రమం నిర్వహించడం, సహిత విద్యనందించడం, ఆర్‌బిసిల ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం, ప్రత్యామ్నాయ పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలు లేని ప్రాంతాలలో బాల్యారంభ కేంద్రాలను స్థాపించడం, ఉపాధ్యాయుల కొరతవున్న పాఠశాలలను గుర్తించి విద్యావాలంటీర్లను నియమించడం, మద్రసాలు ఏర్పాటుచేసి సాధారణ విద్యనందించడం, ఎలిమెంటరీ స్థాయి బాలబాలికలకు జాతీయ విద్యా కార్యక్రమం అమలు పరచడం, పాఠశాలల్లో మౌళిక వసతులు పెంపొందించడం, భవనాలు నిర్మించడం తదితర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంటుంది.

సహిత విద్య ద్వారా ప్రత్యేక అవసరం కలిగిన బాలబాలికల కోసం సర్వశిక్షాఅభియాన్ పలు చర్యలు తీసుకోవాల్సి వుంటుంది. ప్రతి మండలంలో ఒక రిసోర్సు టీచర్‌ను నియమించి గృహ ఆధారిత విద్యను కొనసాగించాలి. అవసరమైన పిల్లలకు తేలికపాటి శస్త్ర చికిత్సలు చేయించాలి. మండల స్థాయిలో ప్రత్యేక అవసరాలు గల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ కూడా నిర్వహించాలన్న నిబంధన వుంది. పై అంశాలలో ఒకటి అర మాత్రమే అధికారులు చేసి చేతులు దులుపు కొంటున్నారన్న అపవాదు అధికారులపై వుంది.

జిల్లాలో 190 ప్రత్యామ్నాయ పాఠశాలలు, 74 బాల్యారంభ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని గతంలో ప్రకటించిన అధికారులు ఆ దిశగా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఈ సంవత్సరం పాఠశాలలు ప్రారంభించి రెండు నెలలు పూర్తికావస్తున్నా ఉపాధ్యాయుల కొరత వున్న పాఠశాలల్లో విద్యావాలంటీర్ల నియామకం ప్రక్రియను ఇంతవరకు ప్రారంభించలేదు. జాతీయ విద్యా కార్యక్రమం ద్వారా బాలికలు అధికంగా వున్న పాఠశాలల్లో వృత్తి విద్య కార్యక్రమాల్లో భాగంగా కుట్లు, అల్లికలు, టైలరింగ్, నాప్‌కిన్స్ తయారీ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని గత సంవత్సరం నిర్ణయించారు. వీటికి నిధుల కొరత లేకున్నా ఎందుకో వీటి గురించి పట్టించుకోవడం మానేశారు. వివిధ కారణాల వల్ల బడి మానేసిన పిల్లలు, బడిఈడు పిల్లలు జిల్లాలో ఇంకా 14వేలకు పైగా వుంటారని అధికారులే అంటున్నారు. కొన్ని పాఠశాలల్లో కనీస మౌళిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం విడుదల చేస్తున్న కోట్ల రూపాయల నిధులు ఏమైపోతున్నాయో అధికారులకే తెలియాలి.

జిల్లాలో సర్వశిక్షా అభియాన్ ద్వారా చేపట్టే కార్యక్రమాలను గతంలో జిల్లా విద్యాశాఖాధికారి పర్యవేక్షించేవారు. కార్యాలయ నిర్వహణ బాధ్యతలను కో - ఆర్డినేటర్ నిర్వహించేవారు. కో - ఆర్డినేటర్ పేరు ప్రాజెక్టు అధికారిగా మార్పు చేయడంతోపాటు సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో అమలు చేసే కార్యక్రమాలు, చేపట్టే పనులను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో ఏ పని జరగాలన్నా, చేపట్టాలన్నా జిల్లా కలెక్టర్ నుంచి ముందుగా అనుమతి తీసుకోవాలి. ప్రభుత్వం ఇన్ని మార్గదర్శకాలు, నిబంధనలు రూపొందించినా కుంభకోణాలు మాత్రం యథాప్రకారం జరిగిపోతూనే వున్నాయి.

సర్వశిక్షా అభియాన్‌లో ఇటీవల కంప్యూటర్ల కొనుగోలుకు సంబంధించి ఒక కుంభకోణం వెలుగు చూసింది. పాఠశాలలకు, మండల విద్యాశాఖ కార్యాలయాలకు గతంలో కంప్యూటర్లను సరఫరా చేయడం జరిగింది. ఈ కంప్యూటర్లను మార్కెట్ ధరకంటే ఎక్కువ ధరకు కొనుగోలు చేయడం, కంప్యూటర్లు విక్రయించే సంస్థల నుంచి కమీషన్లు తీసుకొన్నారన్న ఆరోపణలు అధికారులు ఎదుర్కొంటున్నారు. ఈ కంప్యూటర్ల కొనుగోలు వ్యవహారం ఎప్పుడు జరిగిందన్న సమాచారాన్ని అధికారులు చెప్పడానికి నిరాకరిస్తున్నారు. ఏ అధికారి హయాంలో అవినీతి చోటుచేసుకొందన్న వివరాలు కూడా వెల్లడించేందుకు కార్యాలయ సిబ్బంది నిరాకరిస్తున్నారు. కంప్యూటర్ల కొనుగోలుకు సంబంధించిన వివరాలు వెల్లడిస్తే చిక్కుల్లో పడుతామన్న భయంతో కార్యాలయ సిబ్బంది నోరు మెదపడం లేదు. గత సంవత్సరం సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా కుటుంబ విద్యా విషయంపై సర్వే నిర్వహించడం జరిగింది.

ఈ సర్వేకు సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేసేందుకు 46 మండలాలకు కంప్యూటర్లను కొనుగోలు చేసి సరఫరా చేశారు. కేవలం కంప్యూటర్ల కొనుగోళ్లకు సంబంధించి దాదాపు పది లక్షల రూపాయల మేర కమీషన్ల రూపంలో చేతులు మారినట్లు సమాచారం. వీటితోపాటు టెలివిజన్లు, వినికిడి పరికరాల, కొనుగోళ్లలో కూడా అవినీతి, అక్రమాలు జరిగాయి. వీటన్నింటిపై పూర్తిస్థాయి విచారణ జరిపించి, ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం రాజకీయ వత్తిళ్ల కారణంగా చర్యలు తీసుకోలేక పోయిందన్న విమర్శలు వున్నాయి.

సర్వశిక్షా అభియాన్‌కు కోట్ల రూపాయలు నిధులు ప్రభుత్వం నుంచి విడుదల కావడం, అధికారులు, సిబ్బంది ఈ నిధుల్ని ఇష్టానుసారంగా ఖర్చు చేయడం చేస్తుంటారు. నిధుల వ్యయంపై ఆడిట్ లేకపోవడంతో అధికారుల అవినీతి, అక్రమాలు సకాలంలో బహిర్గతం కాలేక పోతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సర్వశిక్షా అభియాన్‌లో జరుగుతున్న కుంభకోణాలపై సమగ్ర విచారణ జరిపించాల్సిన అవసరం వుంది.

విచారణ జరిపించాం!

2004-05 సంవత్సరంలో సర్వశిక్ష అభియాన్ ద్వారా 319 కంప్యూటర్లను కొనుగోలు చేశారు. వీటిని ఎమ్మార్సీలకు, పాఠశాలలకు సరఫరా చేశారు. ఎమ్మార్సీలకు యిచ్చిన కంప్యూటర్లను స్వాధీనం చేసుకోమని ఎంఇఓలను కోరాము. కొన్ని పాఠశాలలకు



యిచ్చిన కంప్యూటర్లు మరమ్మత్తులకు గురైనాయి. ఈ కొనుగోళ్లు నా హయాంలో జరగలేదు. కంప్యూటర్ల కొనుగోళ్ల వ్యవహారానికి సంబంధించి పూర్తి విచారణ జరిపించాము.

యుగంధర్‌కుమార్
ప్రాజెక్టు అధికారి,
రాజీవ్ విద్యా మిషన్, నెల్లూరు

చందాదారులకు మనవి

- చందా పంపించేటప్పుడు తమ చందా నెంబరు, పూర్తి పేరు, చిరునామా తెలియపరచండి.
- 'జమీన్‌రైతు' చందాదార్లు తమ చందాను ఎం.ఓ/డి.డి రూపంలో మాత్రమే పంపగలరు. చెక్కులు స్వీకరించబడవు.
- మీ చందా నెంబరు, చందా ఏ తేదికి అయిపోతుందో, అడ్రసు రేపరు మీదనే ముద్రించి వుంటుంది. సకాలంలో చందా చెల్లించవలసినదిగా కోరు తున్నాము.

జీవిత చందా రూ.1000/-

సంవత్సర చందా

స్వదేశంలో రూ.200/-
విదేశాలకు రూ.1000/-

జమీన్‌రైతు
పొగతోట, నెల్లూరు - 524 001
ఫోన్: 0861 - 2327354
సెల్: 98489 66190

ఉదయగిరి రైతుల ఆందోళన

జిల్లాలో మెట్ట ప్రాంతం అయిన ఉదయగిరి నియోజకవర్గంలో రైతులకు వరప్రసాదినిగా భావించే గండిపాళెం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కోట్లరూపాయలు వెచ్చిస్తున్నా చివరి ఆయకట్టుకు నీరు అందక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఉదయగిరి మండలంలోని

చివరకు రాని గండిపాళెం నీళ్లు

గండిపాళెం వద్దనున్న పిల్లాపేరు వాగుపై ఈ ప్రాజెక్ట్ కోసం శంకుస్థాపనను 1975లో చేపట్టారు. మండలంలోని 20 గ్రామాలకు చెందిన 16వేలకు పైగా ఎకరాలకు సాగునీరు అందించాలన్న ఉద్దేశంతో కోట్ల రూపాయల వ్యయంతో గండిపాళెం ప్రాజెక్ట్‌ను నిర్మించినా నేటివరకు చివరి ఆయకట్టుకు సాగునీరు అందిన దాఖలాలు లేవు. అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధులు చొరవ చూపకపోవడం రైతుల

తొరవ 14వ పేజీలో



నెల్లూరు గాంధీబొమ్మ వద్ద తెలుగుదేశం పార్టీ నేతృత్వంలో జరిగిన మాక్ పార్లమెంట్‌లో వివిధ జాతీయ నాయకుల వేషధారణలో తెలుగు నేతలు.

అందని రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డులు!

పేదలందరికీ వైద్య చికిత్సలు అందించాలన్న సదాశయంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశ పెట్టింది. అయితే మంత్రి రాజ్యలక్ష్మమ్మ ప్రాతినిధ్యం వహిస్తున్న వెంకటగిరి నియోజకవర్గంలో మాత్రం ఈ ఆరోగ్యశ్రీ కార్డులు ఇంకా పేదలకు అందలేదు. ముఖ్యంగా వెంకటగిరి పట్టణంలో ఇప్పటివరకు ఆరోగ్యశ్రీ కార్డులు అందుకొన్న వారే లేకపోవడం గమనార్హం. తెల్లకార్డులున్న ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ కార్డులు అందజేస్తామని అటు ప్రభుత్వం, ఇటు అధికారులు చెప్తున్నా అది అమలు కావడం లేదు. వెంకటగిరి పట్టణంలోని 25వ వార్డులో చాలా మందికి ఇంత వరకు

వెంకటగిరీయుల లబోదిబో!


ఆరోగ్యశ్రీ కార్డులు ఇవ్వలేదంటే అధికార యంత్రాంగం ఎంతబాగా పని చేస్తుందో అర్థమౌతుంది. మిగతా అన్ని ప్రాంతాల్లో ఈ కార్డులను పంపిణీ చేసి రెండు నెలలు గడుస్తున్నా వెంకటగిరిలో మాత్రం ఇందుకు విరుద్ధంగా వుంది. వైద్య చికిత్సలు అవసరమైన వారు తమకు ఆరోగ్యశ్రీ కార్డులు అంద జేస్తే ఆసుపత్రులలో చికిత్స చేయించుకొంటామని తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా వారి గోడు అరణ్యరోదనే అవుతోంది. అధికారులు మాత్రం రేషన్‌షాపు డీలర్ల ద్వారా ఈ కార్డులను పంపిణీ చేయించామంటూ చేతులు దులుపుకొంటున్నారు తప్ప ప్రభుత్వ పథకాన్ని అమలు చేయాలన్న చిత్తశుద్ధి ఏకోశాన కన్పడడంలేదు. మంత్రి గారైనా జోక్యం చేసుకొని పేద వారికి ఆరోగ్యశ్రీ కార్డులు ఇప్పించాల్సి వుంది.

తుఫాన్ షెల్టర్లలో చతుర్ముఖ పారాయణం

తుఫాన్లు, వరదలు సంభవించినపుడు ప్రజల రక్షణ కోసం తీర ప్రాంతాల్లో తుఫాన్ షెల్టర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అయితే అల్లూరు మండలంలోని తూర్పు గోగులపల్లి, పురిడి, ఇస్కపల్లి గ్రామాల్లో నిర్మించి వున్న ఈ తుఫాన్ షెల్టర్లు

దీనికా రంగులువేసి సింగారించారు

జూద కేంద్రాలుగా మారాయి. నిత్యం చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి వచ్చే పేకాట రాయుళ్లతో ఈ తుఫాన్ షెల్టర్లు కిటకిటలాడుతున్నాయి. వీటి వినియోగం లేకపోయినా ఇటీవల ప్రభుత్వం వీటికి రంగులు వేసి ముస్తాబు చేసింది. దీని వల్ల కాంట్రాక్టర్ల జేబులు నిండాయే తప్ప మరి దేనికి వుపయోగపడడం లేదు. అధికారులు ఈ షెల్టర్ల పైదృష్టి సారించక పోవడంతో వీకటి కార్యకలాపాలకు ఇవి కేంద్రాలుగా మారాయి.



నెల్లూరు పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో న్యాయమూర్తుల ప్రాంతీయ పునశ్చరణ తరగతులను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నారాయణ.



హైదరాబాద్‌లో స్థిరపడను వెళ్తున్న సాహితీవేత్త పచ్చిపులుసు వెంకటేశ్వర్లు దంపతులను సన్మానిస్తున్న కొండా బలరామిరెడ్డి, ఒమ్మిన సుబ్రహ్మణ్యం.

ముత్తుకూరులో మురుగు కంపు

కృష్ణపట్నం పోర్టు ఏర్పాటు, ధర్మల్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుతో మహానగరంగా రూపుదిద్దుకొంటున్న, మండల కేంద్రమైన ముత్తుకూరులో మాత్రం డ్రైనేజీ సమస్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నది. ముత్తుకూరుతోపాటు పలు ప్రాంతాల్లో సైడు కాలువలు లేకపోవడం, కొన్నిచోట్ల కాలువలు వున్నా అవి పూడిపోయి మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారు. మామూలు సమయాల్లో డ్రైనేజీ పొంగి పొర్లుతుంటుంది. అలాంటిది వర్షాకాలం వస్తే ఇక చెప్పనవసరం లేదు. దీనికి తోడు దోమల బెడద ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి

పారిశ్రామిక ప్రగతి సాధించేదెట్లా?

చేస్తున్నది. ఇప్పటికైనా అధికారులు ముత్తుకూరు మండల అభివృద్ధిని దృష్టిలో వుంచుకొని ఈ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాల్సి వుంది.

నిరుద్యోగుల వెతలు

వెంకటగిరిలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు 2007వ సంవత్సరంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్

తొరవ 14వ పేజీలో



తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షునిగా నియమితుడై నెల్లూరు వచ్చిన జీవ రవిచంద్రకు సాదర స్వాగతం!


వంటగ్యాస్ కోసం తిప్పలు

ప్రభుత్వం పొదుపు మహిళలకు దీపం పథకం క్రింద వంట గ్యాస్ పంపిణీ చేసినా డీలర్ల నిర్వాకం కారణంగా చేజర్ల మండలంలోని పలుగ్రామాల మహిళలు గ్యాస్ సిలిండర్లు అందక నానాతిప్పలు పడుతున్నారు. దీపం పథకం క్రింద గ్యాస్ సిలిండర్ల సరఫరా కేంద్రాన్ని చేజర్ల మండలం చిత్తలూరు గ్రామంలో ఏర్పాటు చేశారు అధికారులు. ఈ కేంద్రం ద్వారా పొదుపు మహిళలకు హెచ్‌పి గ్యాస్ సిలిండర్లను అందజేస్తూ వచ్చారు. ఇటీవల కాలంలో ఆ గ్యాస్ పంపిణీ నిర్వాహకులు అవకతవకలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదు రావడంతో అధికారులు ఆ గ్యాస్ ఏజెన్సీని సీజ్ చేశారు. ఈ బాధ్యతను చిత్త

చేజర్ల మహిళల కష్టం తీరేదెలా?

లూరు గ్యాస్ ఏజెన్సీకి అప్పగించారు. అప్పటి నుండి మహిళలకు కష్టాలు మొదలయ్యాయి. నెలలు గడుస్తున్నా గ్యాస్ సిలిండర్లను సరఫరా చేయకపోవడంతో దీపం పథకం క్రింద గ్యాస్ కనెక్షన్ పొందిన లబ్దిదారులు గ్యాస్ ఏజెన్సీ చుట్టు కాళ్ళరిగేలా తిరుగుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని గ్యాస్ పంపిణీ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పంచాయతీరాజ్ సిబ్బంది సమ్మె




దీర్ఘకాలంగా అపరిష్కృతంగా వున్న తమ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 1వ తేదీ నుంచి సమ్మె చేసేందుకు పంచాయితీరాజ్ వుద్యోగులు సన్నాహాలు చేసుకొంటున్నారు. జిల్లా అభివృద్ధి విషయంలో పంచాయితీరాజ్

జరిగితే ఇబ్బందే

సిబ్బంది కీలక పాత్ర పోషిస్తుంటారు. జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో పనిచేసే పంచాయితీరాజ్ సిబ్బందికి ప్రభుత్వం కనీస సౌకర్యాలు, పదోన్నతుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వుద్యోగుల ఆరోపణ. ఇందిరమ్మ గృహాలు, ఉపాధి హామీ పథకం, వృద్ధాప్య పెన్షన్ల మంజూరు చేయడంతో పాటు వీటిని పంచాయితీరాజ్ సిబ్బంది పంపిణీ చేస్తుంటారు. ఇదే కాకుండా వివిధ ప్రభుత్వ శాఖలు అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో పంచాయితీ రాజ్ వుద్యోగులు కష్టపడుతుంటారు. ఇంతచేస్తున్నా వీరికి ఇతర ప్రభుత్వ శాఖల వుద్యోగులకిస్తున్న జీతాలివ్వడం లేదు. పలు పర్యాయాలు అభ్యర్థించినా స్పందన లేకపోవడంతో సమ్మెకు దిగుతున్నారు. పంచాయితీరాజ్ ఉద్యోగులు,

తొరవ 14వ పేజీలో



ప్రహసనమైన కాలుష్య సర్టిఫికేట్లు!

వాహనాల కాలుష్యాన్ని నివారించేందుకు ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాల్లో తప్పుడు సర్టిఫికేట్లు ఇస్తున్నారు. ఇప్పటికే నగరాల్లో వాహనాలు వెదజల్లే కాలుష్యం వల్ల పర్యావరణం పూర్తిగా దెబ్బతినేసింది. ఈ పరిస్థితుల్లో నిర్దీత శాతంకన్నా ఎక్కువ కాలుష్యం కలిగిన వాహనాలకు యజమానులు నిరాటంకంగా కాలుష్య నియంత్రణ సర్టిఫికేట్లు పొందుతుండడంతో పరీక్షా కేంద్రాల ఏర్పాటు లక్ష్యం దెబ్బతింటుంది. నగరంలో నాలుగైదు చోట్ల వాహన కాలుష్య పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి వున్నారు. ఈ కేంద్రాల్లో ఏర్పాటుచేసి వున్న పరీక్షా పరికరాల్లో లోపాల కారణంగా ఒకే వాహనాన్ని రెండుచోట్ల పరీక్షలు చేయిస్తే పొంతన లేని విధంగా పొగ సాంద్రతను సూచిస్తున్నాయి. ఇటీవల ఒక బుల్లెట్ మోటారు

ఒక్కోచోట ఒక్కో సాంద్రత

సైకిల్‌ను ఓ పరీక్షా కేంద్రంలో పరీక్ష చేయిస్తే 5.6శాతం పొగ సాంద్రత వున్నట్లు సూచించింది. అదే వాహనాన్ని మరోచోట పరీక్షిస్తే 1.6 శాతం పొగ సాంద్రతను చూపింది. దేన్ని విశ్వసించాలన్న ధర్మసందేహంలో వాహనదారుడు పడక తప్పడం లేదు. ఈ కాలుష్య నియంత్రణ సర్టిఫి కేట్ల జారీకి పెట్రోల్ వాహనాలకైతే పది నుంచి ఇరవై రూపాయలు, డీజిల్ వాహనాలకైతే నలభై రూపాయలు తీసుకోవాల్సి వుండగా అదనపు వసూళ్లు చేస్తున్నారు. ట్రాక్టర్లు, సిటీ బస్సులు, లారీల వంటి డీజిల్ వాహనాల సర్టిఫికేట్ల జారీకి రెట్టింపు మొత్తాలు అడుగుతున్నట్లు ఆరోపణలున్నాయి. వీటిని అదుపు చేయాల్సిన రవాణాశాఖ పీకల్లోతు అవినీతిలో కూరుకపోయి వుంది. ఇక కాలుష్యం అదుపుకు దేవుడే దిగి వచ్చి ఏదో ఒకటి చేయాలేమో!

పర్మిషన్ లేకుండా బాణ సంచా తయారీ

లంచం తినమరిగిన రెవిన్యూ, ఫైర్ సర్వీసులు

మొన్న నెల్లూరు, నిన్న చిల్లకూరు, నేడు లేబూరులలో అక్రమ బాణసంచా తయారీలో సంభవిస్తున్న పేలుళ్లు, ప్రాణాలు కోల్పోతున్న అభాగ్యుల ఆర్తనాదాలు అధికారుల చెవికి సోకడం లేదు. అక్రమ బాణసంచా తయారీని చూసీ చూడనట్లు వదిలేస్తున్నారు. నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమీపంలోని పొర్లుకట్ల ప్రాంతంలో కనీస రక్షణ చర్యలు తీసుకోకుండా టపాసులు తయారవుతున్నాయి. జనావాస ప్రాంతాలైన చిన్నబజారు, పెద్దబజారుల్లో పెద్దఎత్తున బాణసంచా నిల్వలున్నాయి. ఏమాత్రం ఏమరుపాటులో వున్నా, చిన్న ప్రమాదం జరిగినా నెల్లూరు వన్‌టౌన్ మొత్తం పేలిపోతుంది. జనావాస ప్రాంతాలైన స్టోన్ హౌస్‌పేట, బాలాజీనగర్ ప్రాంతాల్లోనూ పేలుడు పదార్థాల నిల్వలున్నాయి. అయినా పట్టించుకొనే అధికారే లేరు. బాణసంచా తయారీకి రెవిన్యూ, అగ్నిమాపక అధికారులు విచారణ జరిపిన అనంతరం ఇచ్చే నో అబ్జెక్షన్ సర్టి

తొరవ 14వ పేజీలో


అణు కార్యక్రమాల్లో ఎర్రచందనం

నెల్లూరు – కడప జిల్లాల వెంబడి విస్తరించి వున్న వెలుగొండ అడవుల్లో విస్తారంగా ఎర్రచందనం చెట్లున్నాయి. వీటిని చెన్నై ద్వారా విదేశాలకు తరలిస్తున్నారు. ఇంతకాలం ఎర్రచందనాన్ని చైనా, జపాన్‌లలో సంగీత పరికరాలు, విలువైన వస్తువుల తయారీకి మాత్రమే ఉపయోగించేవారని చెప్పుకొనేవారు. ఇటీవల ఎర్రచందనం అక్రమ రవాణాను పరిశీలించిన అధికారులు కాస్త లోతు దర్యాప్తు చేస్తే పలు ఆసక్తికర విషయాలు తెలిసాయి. విలువైన వస్తువుల తయారీకి ఉపయోగించే ఎర్రచందనం కొయ్య నాణ్యత కల్గి ఎటువంటి తొర్రలు లేనివై వుండాలి. ఈ మధ్య కాలంలో ఎగుమతి అవుతున్న

అందువల్లే అంత డిమాండ్

ఎర్రచందనం దుంగలకు నిలువెల్లా బొరియలుంటున్నాయి. ఈ రకం ఎర్రచందనాన్ని పొడిచేసి అణు ధార్మిక కార్యక్రమాల్లో ఉపయోగిస్తున్నారట. రక్తపోటు, డయాబిటిస్ వ్యాధుల నియంత్రణలో ఎర్రచందనం బాగా పనిచేస్తుందని పరిశోధనల్లో తేలడంతో ఈ ఔషధాల తయారీలోనూ దీన్ని వినియోగిస్తున్నారు. ఆయుర్వేదంలోనూ ఎర్రచందనాన్ని వాడి మందులు చేస్తారు. అణు కేంద్రాల్లో శత్రు దేశాల రాడారు కిరణాలు చొరబడకుండా ఎర్రచందనం పొడి పేస్టులా చేసి వుపయోగిస్తున్నారట. అణు కార్యక్రమాలు, విదేశీ ఉప

తొరవ 14వ పేజీలో



కీ॥శే॥ మాగుంట రాఘవరెడ్డి గారు

శ్రద్ధాంజలి

మా ఇంటి జ్యోతి, నిరంతరం మా హృదయాంతరాలలో వెలిగే ధృవతార
మా అభివృద్ధికి కారకులు, అనురాగంతో మమ్మల్ని తన గుండెలలో
దాచుకున్న ప్రేమమయుడు మా తండ్రి కీ॥శే॥ **మాగుంట రాఘవరెడ్డి** గారు.
వారి పవిత్రాత్మకు మా శ్రద్ధాంజలి.

ఆ మహనీయుని **31వ వర్ధంతి** సందర్భంగా
తేది 1-8-2008 శుక్రవారం నెల్లూరు రంగనాయకులపేటలోని
శ్రీ రాఘవ కళ్యాణ మండపం నందు పేదలకు **అన్నదానం** జరుపబడును.

కుమారులు
మాగుంట సుధాకర్‌రెడ్డి
మాగుంట శ్రీనివాసులురెడ్డి, M.P.,

మనుమడు
మాగుంట విజయారెడ్డి
ట్రస్ట్‌బోర్డు సభ్యులు, శ్రీతల్పగిరి రంగనాథస్వామి దేవస్థానం, నెల్లూరు.








జైన్‌గోల్డ్‌లో మగువల మనసు దోచే వడ్డాణాలు

మహిళలకు, వడ్డాణానికి విడదీయలేని అనుబంధం పెనవేసుకొని వుంటుంది. మామూలుగా బంగారం అంటే మక్కువచూపని, ఇష్టపడని ఆడవాళ్లు వుండరు. తమకు ఎన్ని బంగారు నగలు వున్నా ఎప్పటికప్పుడు నూతన ఆభరణాలు కొనాలని, వాటిని ధరించి పదిమందిలో ప్రత్యేకంగా కన్పించాలని అనుకొంటూ వుంటారు మహిళలు. ఎన్ని ఆభరణాలున్నా అన్నింటిలోకి ఒక ప్రత్యేక స్థానాన్ని కల్గివుండేది వడ్డాణం. ఈ వడ్డాణాలను ధరించడం అనేది అనాదిగా వస్తున్న ఆచారమనే చెప్పాలి. రాజుల కాలం నుంచి కూడా బంగారు ఆభరణాలలో ఈ వడ్డాణాన్ని రాణులు ధరించేవాళ్లని చెప్తుంటారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు తరాలు మారినా తరగని మమకారం వడ్డాణానికి వుందంటే అతిశయోక్తి కాదు. అంతటి పేరు ప్రఖ్యాతులున్న వడ్డాణాలను విరివిగా అందిస్తుంది ఆచారివీధిలోని జైన్‌గోల్డ్ షోరూం. కొన్నేళ్లుగా నెల్లూరీయులకు స్వచ్ఛమైన, మన్నికైన బంగారాన్ని అందిస్తున్న జైన్‌గోల్డ్ షోరూం నిర్వాహకులు మారుతున్న కాలానికి అనుగుణంగా వెరైటీ బంగారు, వజ్రాభరణాలను తయారుచేసి ఇవ్వడమే కాక పాత, కొత్తల మేలు కలయికగా వుండే ఆభరణాలను సైతం రూపొందిస్తున్నారు. అలాంటి వాటిలో ఈ వడ్డాణాలు ఒకటి. ఎవర్‌గ్రీన్ మోడల్‌గా చెప్పబడే ఈ వడ్డాణాలను నిపుణులచే ఆకర్షణీయమైన మోడల్స్‌లో మహిళల మనసు దోచుకొనేలా అందిస్తున్నారు. అష్టలక్ష్మి, గజలక్ష్మి, నెమలి బొమ్మలతో రూపొందించబడే ఈ వడ్డాణాలలో కెంపులు, పచ్చలు, ముత్యాలు పొదిగి వుంటుండడంతో కొనుగోలుదారులను ఆకర్షించేలా వున్నాయి. పది సవర్ల నుంచి 50 సవర్ల వరకు తయారుచేసిన వడ్డాణాలతోపాటు తక్కువ బరువు వుండే ఫ్యాన్సీ వడ్డాణాలు సైతం జైన్‌గోల్డ్‌లో అందుబాటులో వున్నాయి. వీటితోపాటు చిన్న పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన వడ్డాణాలన్నీ హాల్‌మార్క్ బంగారంతో దొరుకుతున్నాయి. నేటి ట్రెండ్‌కు తగినట్లు ఫ్యాన్సీ మోడల్స్‌ను ధరించే యువతులు సైతం పెళ్లిళ్లు, ఫంక్షన్లు, ఇతరత్రా శుభకార్యాలు, వేడుకల సమయాల్లో ఇతర బంగారు ఆభరణాలతోపాటు వడ్డాణాలను ధరించడం అనేది ఇటీవల కాలంలో బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అంతటి డిమాండ్ వుండే వడ్డాణాల్లో మంచి మోడల్స్ కావాలనుకొనేవారు జైన్‌గోల్డ్ షోరూంను సందర్శించవచ్చు.

బెనారస్ గుడ్డతో గృహాలంకరణ!

అందంగా నిర్మించుకొన్న ఇంటిని మరింత అందంగా ముస్తాబు చేసుకొనేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నిస్తుంటారు. తమకు అనువైన స్థాయిలోనే ఎవరికి వారు తమ ఇష్టాఇష్టాలకు తగినట్లు వివిధ అలంకరణ వస్తుసామగ్రిని కొనుగోలు చేసి గృహాలకు నూతన సొబగులు అద్దుతుంటారు. అలాంటి వారి కోసం ఎప్పటికప్పుడు మార్కెట్‌లోకి అనేక గృహోపకరణ, గృహాలంకరణ వస్తువులు వస్తూనేవుంటాయి. అయితే ఎన్ని రకాల కొత్త వస్తువులు వచ్చినా వేటికవే ప్రత్యేకంగాను, కొత్తవిగాను కన్పడుతూనే వుంటాయి వినియోగదారులను ఆకర్షిస్తునే వుంటాయి. ఈ కోవలో నెల్లూరీయుల కోసం పొగతోటలోని ప్రభవలో వచ్చివున్నాయి. రాజస్థాన్, బెనారస్ క్లాత్‌తో తయారుచేసిన లెటర్‌బాక్స్‌లు, టేబుల్ మ్యాట్లు. మామూలుగా బెనారస్ వస్త్రాలు అనేవి మహిళలు ధరించే చీరల్లో బాగా ప్రాచుర్యంలో వుండే వస్త్రాలు. వీటితో కొత్తగా లెటర్‌బాక్స్‌లు, టేబుల్ మ్యాట్లు తయారుచేయడం రాజస్థాన్ కళాకారుల నైపుణ్యానికి దర్పం పడుతుంది. చూడగానే ఆకట్టుకొనేలా వుండే బెనారస్ వస్త్రాన్ని అందంగా మలచి రూపొందించిన ఈ లెటర్ బాక్స్‌లు కళాకారుల అభిరుచిని తెలియజేస్తున్నాయి. వీటితో పాటు టెలిఫోన్ మ్యాట్స్, సెల్‌ఫోన్ పోచ్‌లు సైతం వస్త్రాలతో పాటు ప్రత్యేకంగా రూపొందించిన కలంకారి వర్క్ వస్తువులు కొత్తగా నగర వాసులను ఆకర్షిస్తున్నాయనే చెప్పొచ్చు. ఇవే కాకుండా రిషీవ్యాలి ప్రాంతంలోని హస్తకళాకారులతో రూపుదిద్దుకొన్న క్లాత్‌ఫైల్స్ మరో ప్రత్యేక అంశంగా చెప్పుకోవచ్చు. కార్యాలయాలు, ఇంటిలో ముఖ్యమైన పత్రాలను దాచుకొనేందుకు ఫైల్స్‌ను వుపయోగించడం సర్వసాధారణం. అలాంటి ఫైల్స్‌ను గుడ్డతో తయారుచేయడమే కాకుండా వాటిపై అందమైన డిజైన్లను చేతితో వేసి ముస్తాబు చేయడం కళాకారుల ప్రతిభకు అద్దంపడుతుంది. ప్యూర్‌కాటన్ వస్త్రాలు, బెనారస్‌పట్టు వస్త్రాలతో తయారైన లెటర్‌బాక్స్‌లు, టేబుల్‌మ్యాట్లు, టెలిఫోన్ మ్యాట్లు కావాలనుకొనేవారు ప్రభవను సందర్శించాల్సిందే.







నెక్‌టైతో హుందాతనం

ఫ్యాషన్... దీని గురించి ఎన్నిసార్లు చర్చించుకొన్నా ఈ రంగం క్రొత్త పుంతలు తొక్కుతూనే ఉంటుంది. రోజు రోజుకు కొంగొత్త రకాలు, డిజైన్లతో వినూత్నంగా మార్కెట్లో దర్శనమిస్తుంటాయి. ముఖ్యంగా వస్త్ర రంగంలో ఫ్యాషన్‌కు ఎంతో క్రేజ్ వుంది. స్త్రీ, పురుషులు అన్న తేడా లేకుండా ప్రతిఒక్కరికి సంబంధించిన డ్రస్సులు కొత్త కొత్త డిజైన్లతో తయారౌతున్నాయి. శరీరానికి సరిపడేలా ఉండడంతో పాటు హుందాతనాన్ని తీసుకొని వచ్చేలా వుండే వస్త్రాలను ధరించేందుకు ఎక్కువ మంది ఇష్టపడుతుంటారు. కళాశాలకు వెళ్లే యువతి, యువకుల నుంచి ఉద్యోగులు, గృహిణులు, వ్యాపారులు ఇలా ప్రతి ఒక్కరు కొత్త రకం దుస్తులను లేటెస్ట్ డిజైన్లతో ఉండే వాటిని వేసుకొనేందుకు మక్కువ చూపుతారు. సాధారణ వస్త్రాలకు భిన్నంగా వస్త్రరంగంలో ప్రత్యేకతను సంతరించుకొని వుండేవి నెక్‌టైలు. టై అనగానే ఒక ప్రత్యేకత కొట్టొచ్చినట్లు కన్పడుతుంది అది ధరించిన వారిలో. సూటు, బూటు, టై అనేది మనం సాధారణంగా అనుకొనే మాట. కాన్వెంట్లకు వెళ్లే విద్యార్థుల నుంచి ఉద్యోగుల వరకు ప్రతి ఒక్కరు ధరించేది టై. ముఖ్యంగా పురుషులకు హుందాతనాన్ని, దర్పాన్ని తీసుకొని రావడంలో టై అనేది ప్రధాన పాత్ర పోషిస్తుంది. చిన్న చిన్న ఉద్యోగులు మొదలు కార్పొరేట్ స్థాయి ఉద్యోగులు, సిఇఓల వరకు వేసుకొనే దుస్తులల్లో నెక్‌టై అనేది తప్పని సరిగా ధరించడాన్ని చూస్తూనే వుంటాం. కార్పొరేట్ సంస్కృతి బాగా ప్రాచుర్యంలోకి వచ్చిన తరువాత టైల వాడకం గణనీయంగా పెరిగిందనే చెప్పాలి. మగవారితో పాటు మహిళలు సైతం ఉద్యోగాలలో పెద్ద పెద్ద స్థాయిలో విధులు నిర్వహిస్తుండడంతో వారూ టైలను వాడుతున్నారు. వేసుకొనే డ్రస్‌కు సూటయ్యేలా వివిధ రంగులు, పలు డిజైన్లలో టైలను తయారు చేసి అందిస్తున్నాయి వివిధ దుస్తుల కంపెనీలు. ముఖ్యంగా ఫ్యాషన్ ప్రపంచంలో వినూత్న పోకడలు వచ్చిన తరువాత మామూలు వస్త్రాల్లో కొత్తదనం చోటు చేసుకొన్న విధంగానే టైల తయారీలోనూ నూతన మార్పులు వచ్చాయి. మోడ్రన్ జనరేషన్‌కు తగినట్లు వారు నచ్చి మెచ్చేలా సాధారణంగా వినియోగించే టైలతో పాటు ప్రత్యేకంగా పార్టీలు, ఫంక్షన్లు, సమావేశాలలో కట్టుకొనేందుకు ప్రత్యేకంగా రూపొందించిన టైలు దొరుకుతున్నాయి. ఇవే కాకుండా డిజైన్ టైలు, కార్టూన్ బొమ్మలు ఉండేవి మార్కెట్లోకి వచ్చి వున్నాయి. మంచి డ్రస్సు వేసుకొని హుందాగా కన్పించాలని అనుకొనే వారు వారి అభిరుచికి, పనిచేసే స్థాయికి తగినట్లు వుండే మంచి నెక్‌టైలను వినియోగించవచ్చు.





చినుకుపడితే ఛిద్రం!

నెల్లూరు సొగసు చూడతరమా?




నెల్లూరు నగరంలో నాలుగు చినుకులు రాలితే చాలు ఇంటినుంచి వీధిలోనికి కాలుపెట్టే అవకాశం లేకుండా పోతుంది. 26, 27 తేదీల్లో నగరంలో చిన్నపాటి వర్షం పడింది. అంతే; ముత్తుకూరు అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిండిపోయింది. ఆత్మకూరు బస్టాండ్, మాగుంట లేఅవుట్ బ్రిడ్జిల గుండా ద్విచక్ర వాహనాలు పోలేని పరిస్థితి నెలకొంది. ట్రంకురోడ్డంతా మురికి నీరు దానిపై అమేధ్యం తేలుతూ కంపుకంపుగా తయారయ్యింది. చిన్న బజారు, పెద్దబజారు, కలెక్టరేట్ చుట్టు ప్రక్కల వీధులు చండాలంగా తయారయ్యాయి. ఓ మోస్తరు గాలి వీయడంతో నెల్లూరు కార్పొరేషన్ ఆఫీసులో ఎప్పటినుంచో వున్న రాగిచెట్టు పడిపోయి ఓ స్కూటర్ ధ్వంసమయ్యింది. నెల్లూరు కార్పొరేషన్ అయినా డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచే చర్యలే లేవు. పనికిమాలిన రాజకీయాలతోనే పాలన సాగుతుంది. నెల్లూరు రోడ్లపై మురికి నీళ్లలో నడిస్తే చర్మ వ్యాధులు ఖాయమంటున్నారు డెర్మటాలజిస్టులు. తస్మాత్ జాగ్రత్త సుమా!

నిబంధనలకు విరుద్ధంగా పెట్రోల్ బంక్!

గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోల్ బంకులను జనావాసాలకు దూరంగా వుండే ప్రాంతాలలో ఏర్పాటు చేసుకోవాలన్నది ప్రభుత్వ నిబంధన. ఈ నిబంధనలకు అనుగుణంగానే పలుచోట్ల గ్యాస్ గోడౌన్లు, పెట్రోల్ బంకులు ఏర్పాటౌతుంటాయి. కానీ నగరంలోని కళ్యాణి ఫిలిమ్స్ వద్ద పెట్రోల్ బంకును ఏర్పాటు

తరువాయి 14వ పేజీలో



నెల్లూరులో జడలు విప్పిన అతిసారం

నెల్లూరు నగరంలో అతిసార వ్యాధి జడలు విప్పింది. వయస్సుతో సంబంధం లేకుండా పిల్లలు, యువతీ యువకులు, మధ్య వయస్కులు, ముసలీ ముతకలకు ఈ వ్యాధి సోకడంతో తల్లడిల్లిపోతున్నారు. నగరంలోని వెంగళరావునగర్, చంద్రబాబునగర్, మన్సూర్ నగర్, పొర్లుకట్ట, ప్రగతినగర్, వెంకటేశ్వరపురం ప్రాంతాల్లో ఎక్కువ మందికి అతిసార వ్యాధి సోకింది. దీంతో వ్యాధిగ్రస్తులు వందల సంఖ్యలో తరలిరావడంతో రామచంద్రారెడ్డి హాస్పిటల్, నెల్లూరు హాస్పిటల్, జయభారత్ హాస్పిటల్, చిన్నపిల్లలాసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. నగరంలో పారిశుద్ధ్యం లోపించడం, కలుషిత నీరు తాగడం వల్ల వ్యాధి సోకుతున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. ఎమ్మెల్యే ప్రత్యేకశ్రద్ధ తీసుకొని నెల్లూరు చెరువు ఎండబెట్టడంతో నగరంలోని మూలాపేట, పొదలకూరురోడ్డు, డైకసరోడ్డు, గాంధీనగర్, వేదాయపాళెం,

కార్పొరేషన్ కొళాయిల్లో సరఫరా అయ్యే నీళ్లే కారణం.

నిప్పో, అయ్యప్పగుడి సెంటర్‌లలో ఇప్పటికే నీటి సమస్యతో జనం అల్లాడిపోతున్నారు. కార్పొరేషన్ కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్న నీటిని సరిగ్గా క్లోరినేషన్ చేయడం లేదు. పంపింగ్ సెంటర్ల నుంచి స్థానిక ట్యాంకులకు చేరేలోపల పలుచోట్ల పైపులు పగిలిపోయి నీరు కలుషితమై పోతున్నా పట్టించుకొనేవారు లేరు. కలెక్టర్, ఎస్పీ బంగ్లాల పరిసర ప్రాంతాల్లో, గాంధీనగర్‌కు వెళ్లే పైపు లైన్లు ప్రతిరోజూ పగిలిపోతూ వుంటాయి. రెండు, మూడు రోజులకోసారి వీటికి మరమ్మత్తులు చేస్తారు. అంతవరకు ఈ నీటిని తాగిన జనం అతిసారనే కాదు నానారకాల వ్యాధులు తెచ్చుకొంటున్నారు. అతిసార వ్యాధి విజృంభించిన నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపర్చను, పరిశుభ్రమైన నీటిని అందించను కార్పొరేషన్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి. వైద్య ఆరోగ్య శాఖ ఈ వ్యవహారంలో మీనమేషాలు లెక్కించడం తగను గాక తగదు.

శ్రీ చైతన్యపై ట్రాఫిక్ పోలీసుల ప్రేమ!



ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై పోలీసులు కేసులు నమోదు చేయడం, జరిమానా విధించడం చేస్తుంటారు. ముఖ్యంగా ఆటో తోలుకొని కుటుంబాన్ని పోషించుకొనే నిరుపేద ఆటోవారిపై పోలీసులు విరుచుకపడడం, వారికి జరిమానా వేయడం


లంచాలే కారణమా?

చూస్తుంటాం. అయితే ట్రాఫిక్ నిబంధనలు ఖాతరు చేయకుండా నడిరోడ్డులో బస్సులు, వ్యాన్‌లను నిలిపి వేస్తున్నారు నెల్లూరులోని శ్రీచైతన్య విద్యాసంస్థల నిర్వాహకులు. టౌన్‌హాల్ ఎదురుగా ఉదయం, సాయంత్రం వేళల్లో వరుసగా వాహనాలను రోడ్డుకు అడ్డంగా నిలిపివేస్తుండడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్నది. ట్రాఫిక్ రూల్సును కాదని, పోలీసులంటే ఏ మాత్రం లెక్కచేయకుండా చైతన్య విద్యాసంస్థలకు చెందిన బస్సులు, వ్యాన్‌లు రోడ్డుపై నిలిపివేస్తున్నా నెల్లూరు పోలీసులకు మాత్రం ఇది కనపడక పోవడం విచిత్రంగా వుంది. ఈ విద్యా సంస్థల వాహనాల వల్ల వీఆర్‌సి నుంచి గాంధీబొమ్మ వరకు వెళ్లే వాహనాలు ఉదయం, సాయంత్రం పలు ఇబ్బందులు పడుతున్నాయి. ఇంత బహిరంగంగా వాహనాలు అడ్డదిడ్డంగా రోడ్డుపై నిలిపివేస్తున్నా పోలీసులు మాత్రం చూసీచూడ

తరువాయి 14వ పేజీలో

రామదొరైకి నాయుడమ్మ అవార్డు

నెల్లూరులోని నాయుడమ్మ సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆల్టర్నేటివ్స్, తమిళనాడు కవరైపేటలోని ఆర్ఎమ్‌కె ఇంజనీరింగ్ కాలేజీలు సంయుక్తంగా అందించే 'నాయుడమ్మ అవార్డు'ను ఈ యేడాది టిసిఎస్ సిఇఓ రామదొరైకి ప్రదానం చేయనున్నారు. నవంబర్ 3వ తేదీ కవరైపేటలోని ఆర్ఎమ్‌కె ఇంజనీరింగ్ కాలేజీలో



జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును ప్రధానం చేస్తున్నట్లు నాయుడమ్మ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ జగదీష్ చెప్పారు. రామదొరై దేశంలో మేటి ఐటి కంపెనీలలో ఒకటైన టిసిఎస్ ఎదుగుదలకు ఎంతో కృషి చేసినందు వల్ల ఈ అవార్డుకు ఎంపిక చేశారు. గతంలో నాయుడమ్మ అవార్డును అందుకొన్న ప్రముఖుల్లో డాక్టర్ కస్తూరి రంగన్, డాక్టర్ అనిల్ కకోద్కర్, ప్రొఫెసర్ కిరీత్ ఫారిక్ వున్నారు.



శవాలను అమ్మేస్తున్నారు

కాదేది అమ్మకానికి అనర్హమంటూ నెల్లూరు పెద్దాసుపత్రిలో శవాలను అమ్మేస్తున్నారు. పెద్దాసుపత్రిలో ఆరోగ్యం సరిలేని అనాథలు, అభాగ్యులు చేరి వ్యాధులు తగ్గక ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటువంటి మృతదేహాలను పోలీసులు పంచనామా చేసిన తర్వాత కార్పొరేషన్‌కు అప్పగిస్తారు. వీరు ఈ శవాలను పెన్నానదికి తీసుకొని వెళ్లి ఖననం చేయాలి. అయితే కార్పొరేషన్ సిబ్బంది ఆ పని చేయక నెల్లూరు, కర్నూలులోని మెడికల్ కాలేజి నిర్వాహకులకు సమాచారం అందిస్తున్నారు. ఇక్కడుండే వారి మనిషి తక్షణం ఐదు వేల రూపాయలు చెల్లించి వీటిని స్వాధీనం చేసుకొని ప్రత్యేక లేపనాలు పూసి గమ్యస్థానాలకు తీసుకెళ్లి పోతున్నారు.

గతంలో క్షయ ఆసుపత్రిలో మరణించిన మహిళ మృతదేహాన్ని ఇదేవిధంగా మాయం చేసినప్పుడు పెద్ద గొడవ జరిగింది. కానీ బాధితులను మెడికల్ కాలేజి నిర్వాహకులు సంతృప్తి పర్చడంతో ఆ గొడవ సర్దుకొంది. ఇటీవల నెల్లూరు రోడ్లపై నడిచి వెళ్తున్న ఓ మధ్యవయస్కుడు గుండెపోటు వచ్చి

నెల్లూరులో ఘోర కలి

పడిపోతే పెద్దాసుపత్రికి తీసుకెళ్లగా మరణించాడు. వెనువెంటనే శవాన్ని మెడికల్ కాలేజి వాళ్లు పట్టుకెళ్లిన వ్యవహారంపై పెద్దాసుపత్రి ఆవరణలో పెద్ద గొడవ జరిగినా మీడియా కప్పిపెట్టేసింది. పెద్దాసుపత్రి నుంచి నెలకు కనీ

తరువాయి 14వ పేజీలో

వారఫలాలు

తేది 2-8-2008 నుంచి 8-8-2008 వరకు కర్కాటకంలో రవి, బుధ, కేతువులు; సింహంలో కుజ, శుక్ర, శనులు; ధనస్సులో గురువు; మకరంలో రాహువు; కర్క, సింహ, కన్య, తులల్లో చంద్రుడు సంచరిస్తారు.



మేషం
(అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

తీవ్రమైన అనారోగ్య బాధలు లేకపోయినా గాస్ట్రిక్ ఇబ్బందులుంటాయి. కళత్ర సంబంధాలు చక్కగా వుంటాయి. పరస్పర అవగాహన ప్రశాంతతనిస్తుంది. సంతాన ఆరోగ్యం ఇబ్బంది పెడుతుంది. కానీ చదువులో ముందంజ వేస్తారు. ఆర్థిక విషయాలు చక్కగా వుంటాయి. స్పెక్యులేషన్ లాభించవచ్చు. మార్కెట్టు ధోరణిని అవగాహన చేసుకొని వ్యాపార రంగంలో ముందంజ వేస్తారు. వృత్తిపరులు, కళాకారులు లాభపడతారు.



వృషభం
(కృత్తిక 2,3,4 పా., రోహిణి, మృగశీర్ష 1,2 పా.)

ఆంత్ర సంబంధిత బాధలు తప్ప వేరే ఇబ్బందులుండవు. దైవసంబంధిత కార్యాల్లో పాల్గొంటారు. కుటుంబంలో చిన్న చిన్న సమస్యలుంటాయి. పెద్దల ప్రవర్తన చిరాకునిస్తుంది. పిల్లలు సరిగా చదువులో పాల్గొనరు. బంధుమిత్రులతో కోపతాపాలుంటాయి. ఆర్థిక విషయాలు తృప్తికరంగా వుంటాయి. రావలసిన, ఎదురుచూసిన ధనప్రాప్తి బాగా వుంటుంది. వృత్తిపరులకు, కళాకారులకు కలసిరాని కాలం. ఉద్యోగులకు తృప్తికరమైన వారం.



మిథునం
(మృగశీర 3,4 పా., ఆర్ద్ర పునర్వసు 1,2,3 పా.)

ఆరోగ్య విషయం చక్కగా వుంటుంది. దీర్ఘకాలిక రోగులకు బాధలుండవు. బంధువుల తోడ్పాటు చక్కగా వుంటుంది. విందులు, వినోదాలు చోటుచేసుకొంటాయి. చిరకాల మిత్రుల్ని కలుసుకొంటారు. ఆర్థిక విషయం చక్కగా వుంటుంది. అప్పులు తీరుతాయి. రావలసినవి, ఎదురుచూసినవి అందుకొంటారు. స్పెక్యులేషన్ పనికిరాదు. వృత్తిపరులు లాభపడతారు. ఉద్యోగులకు మంచి కాలం. విద్యార్థులకు సత్ఫలితాలు ఆనందానిస్తాయి.



కర్కాటకం
(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

తీవ్ర అనారోగ్య బాధలుంటాయి. కుటుంబంలో సమస్యలు, చీకాకులు అధికం. తల్లి అనారోగ్యం ఆందోళనదాయకం. ఆర్థిక విషయాలు కొంత పరవాలేదు. కోరినచోట అప్పు లభిస్తుంది. భాగస్వాముల ప్రవర్తన మిమ్మల్ని ఇబ్బంది పెడుతుంది. కొనుగోలుదారులతో ప్రశాంతత తగ్గుతుంది. వృత్తిపరులు, కళాకారులు తమ రంగాల్ని విస్తృత పరుస్తారు. నిరుద్యోగులకు ఉద్యోగ ప్రాప్తి. గృహిణులకు గర్భకోశ సంబంధిత బాధలుండవచ్చు.



సింహం
(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

వాత సంబంధిత బాధలుండవచ్చు. దీర్ఘరోగులకు కొద్ది ఆందోళన. పరస్పర అవగాహనతో కుటుంబంలో ప్రశాంతత నెలకొంటుంది. తల్లి అనారోగ్య అవకాశాలు అధికం. ఆర్థిక విషయాలు చక్కగావుంటాయి. ఎదురుచూసిన, రావలసిన డబ్బు చేతి కందుతుంది. మిత్రుల మూలంగా ఋణప్రాప్తి అవకాశాలున్నాయి. వ్యాపారులు భాగస్వాములతో జాగ్రత్తగా వుండాలి. మోసగింపబడే అవకాశాలున్నాయి. పోటీలు కూడా అధికం.



కన్య
(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

జీవశక్తి లోపించి దైనందిన కార్యాల్లో కూడా ఉత్సాహం చూపలేరు. తలకు గాయాలు తగిలే అవకాశం. ఆంత్ర సంబంధిత బాధలుంటాయి. కుటుంబ సభ్యులతో గొడవలు, తగాదాలుంటాయి. సంతానం బాధలు చికాకు పరుస్తాయి. ఆర్థిక విషయాలు అంతంత మాత్రమే. స్పెక్యులేషన్ జోలికి పోవద్దు. వ్యాపారంలో ఊహించని పరిణామాలు. తోటివారు మోసగించవచ్చు. కొత్త పెట్టుబడి ఆలోచనలు వద్దు.

పి.ఎం.గోపాలాచారి,
16/1020, పొగతోట, నెల్లూరు - 1.
E-mail:maripmgg@yahoo.com

పంచాంగం

శుభ ముహూర్తాలు

4, 6, 8 తేదీల్లో మీనలగ్నంలో రా.9.00.గం.ల నుండి 10.30 వరకు గృహ ప్రవేశం, వివాహాదులకు.
6, 8 తేదీల్లో కన్యలగ్నంలో ఉ.8.45. గం.ల నుండి 10.45 వరకు దేవతా ప్రతిష్టలకు.
4వ తేదీ మేషలగ్నంలో రా.10.30. గం.ల నుండి 12.00 వరకు గృహప్రవేశానికి.
6వ తేదీ వృషభలగ్నంలో రా.12.00 నుండి 2.00 వరకు వివాహాలు చేసుకోవచ్చు.


ఆగస్టు తిథులు
శ్రావణ శుద్ధ

2	శని	పాడ్యమి	మ.1.14గం.ల.వ
3	ఆది	విదియ	ఉ.11.28గం.ల.వ
4	సోమ	తదియ	ఉ.10.19గం.ల.వ
5	మంగళ	చవితి	ఉ.9.52గం.ల.వ
6	బుధ	పంచమి	ఉ.10.07గం.ల.వ
7	గురు	షష్ఠి	ఉ.11.05గం.ల.వ
8	శుక్ర	సప్తమి	మ.12.40గం.ల.వ



తులా
(చిత్త 3,4పా., స్వాతి, విశాఖ1,2,3 పా.)

ఆరోగ్య విషయం చక్కగా వుంటుంది. కుటుంబంలో ప్రశాంత కానవస్తుంది. పరస్పర అవగాహన చక్కగా వుంటుంది. ఆర్థిక విషయాలు మేలు. చాలా రోజులుగా రావలసిన, ఎదురు చూసిన డబ్బు చేతికందుతుంది. బ్యాంకు రుణాలు పెంచుతారు. వ్యాపారులకు సాధారణంగా వుంటుంది. ఆదాయాలు బాగా లభిస్తాయి. రాజకీయులకు మంది ఫలితాలు. ప్రభుత్వ సంబంధిత కార్యాలు ఫలిస్తాయి. విద్యార్థులకు చదువు సాగదు.



వృశ్చికం
(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు మాత్రమే. కళత్ర సహకారం బాగా వుంటుంది. నూతన మిత్రుల ప్రాప్తి. ఆర్థికంగా తృప్తి లభిస్తుంది. వివిధ రూపాల్లో ధనప్రాప్తి. నిల్వలు పెంచుతారు. వ్యాపారులకు చాలా ప్రోత్సాహకరమైన వారం. వ్యాపార విస్తరణ చేస్తారు. వృత్తిపరులు బాగా రాణిస్తారు. కళాకారులకు పేరుప్రఖ్యాతులు లభిస్తాయి. రాజకీయులకు యోగకాలం. ఉద్యోగుల ప్రయత్నాలు విజయవంతమవుతాయి.



ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

భార్యాభర్తల సంబంధం చక్కగా వుంటుంది. సంతానం ఆరోగ్యం ఇబ్బంది పెట్టవచ్చు. సోదరుల సాయం ఉంటుంది. ధనాదాయంలో నూతన అవకాశాలు కనిపిస్తున్నాయి. చేతినిండా డబ్బు వున్నా ఖర్చులు అధికం. స్పెక్యులేషన్ జోలికి పోవద్దు. బంధువుల రాక గృహిణులను ఇబ్బంది పెడుతుంది. కొత్త భాగస్వాముల రాకతో వ్యాపారం ఊపందుకొంటుంది. ఉద్యోగులకు మార్పు అవకాశాలు. రాజకీయులకు మంది సమయం.




మకరం
(ఉత్తరాషాఢ, 2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

హఠాత్పరిణామాల వల్ల తీవ్ర అనారోగ్య పరిస్థితి. పైత్య ప్రకోపం, బి.పి బాధలధికం. గాస్ట్రిక్ బాధలుంటాయి. ఆర్థిక పెంపుదలకు నూతన పథకాలు ఏర్పరుస్తారు. వాహనం, ఆభరణాలు కొంటారు. భాగస్వామ్యంలో గొడవలు తలెత్తవచ్చు. నూతన పెట్టుబడులు వద్దు. వృత్తిపరులు అధిక శ్రమకోర్చి అధిక లాభాలు గడిస్తారు. ఉద్యోగులకు పైవారి ఆదరం బాగా లభిస్తుంది. విద్యార్థులు వృధా కాలక్షేపం చేస్తారు.



కుంభం
(ధనిష్ఠ 3,4 పా., శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పా.)

ఆరోగ్య విషయంలో అతిజాగ్రత్త అవసరం. ప్రమాదాలు, గాయాల అవకాశాలు లేకపోలేదు. భార్యాభర్తల సంబంధం చక్కగా వుండదు. అవగాహనాలోపం కుటుంబ సభ్యుల మధ్య సమస్యలు తెస్తుంది. ధనాదాయంతో ఆటంకాలు. ఊహించని అధిక ఖర్చులు ఇరకాటంలో పెడతాయి. వ్యాపారులకు ఆదాయం తక్కువ. నగదు అమ్మకాలు తగ్గుముఖం పడతాయి. వృత్తిపరులకు, కళాకారులకు పోటీ అధికం.



మీనం
(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఆరోగ్య విషయంలో చాలా చక్కని కాలమని చెప్పాలి. దీర్ఘకాలిక రోగులు హాయిగా గాలి పీల్చుకొంటారు. కుటుంబంలో సంతోషం తాండవిస్తుంది. కళత్ర సహకారం చక్కగా వుంటుంది. సంతానం అన్ని రంగాల్లో ముందంజవేస్తుంది. బంధుమిత్రులు చేయి అందిస్తారు. ఆదాయం చక్కగా వుండి ఖర్చు అదుపులో వుంటుంది. అప్పులు తీరుతాయి. భాగస్వాముల సదాలోచనతో వ్యాపారం పుంజుకొంటుంది.

వాస్తు 'సమతుల్యస్థితి' విచ్ఛిన్నం 'ప్రళయం'!

వాస్తు సందేహాలు-సమాధానాలు
ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్ : 2322345
సెల్: 94901 25878
4వ వీధి, గాయత్రినగర్
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

కె.అరవింద్‌ప్రకాశం కర్నూలు

** వాస్తు 'సమతుల్యస్థితి' అంటే ఏమిటి?*

పంచభూతాలైన పృథ్వి, ఆకాశం, జలం, అగ్ని, వాయువు 'సమతుల్యం'గా వుండటాన్ని వాస్తు సమతుల్య స్థితి అంటారు. శరీరానికైనా, ప్రకృతికైనా ఈ స్థితి ముఖ్యం. సమతుల్యత వికటిస్తే 'ప్రళయం' వస్తుంది.

ఎస్.తాతాచార్యులు నెల్లూరు

** మా కాలం నాటికి, ఇప్పటికీ వాతావరణంలో అనేక మార్పులు వచ్చాయి. ఎందువల్ల?*

ప్రకృతిలో 'సమస్థితి' లోపించింది. ఋతువులు మారిపోయి, ఖగోళ శాస్త్రంలో వరాహ మిహిరుడు చెప్పిన అనేక ఉత్పాతాలు చోటు చేసుకుంటున్నాయి.

పి.శరణ్య గుంటూరు

** వాస్తుశాస్త్రాలు కలికాలాన్ని గురించి ఏమని చెబుతున్నాయి?*

'భూగోళం'లోని అనేక ప్రాంతాల్లో వాస్తుస్థితి చిన్నాభిన్నమవుతున్నందువల్ల శీతోష్ణాలు ప్రకోపిస్తాయని విశ్వామిత్ర వాస్తు ఏనాడో హెచ్చరించింది.

డా॥కిరణ్‌కుమార్ కర్నూలు

** 'జీవ, మృత్యుస్థితుల' విషయమై వాస్తుశాస్త్రంలో విశ్వామిత్రుడు ఏమిచెప్పాడు?*

విశ్వామిత్ర వాస్తులో ప్రకృతి సమతుల్యతా లోపం వల్ల అగ్ని, జలం, వాయువులు విజృంభిస్తాయని వుంది. హిమాలయాలు, ఉత్తర ధృవాలు విపరీతంగా కరగడం వల్ల అడుగు పొరల్లోని మిథైల్, కార్బన్‌డైఆక్సైడ్ వాయువులు విజృంభించి భూమిని వేడెక్కేలా చేసి జీవరాశిని నిర్జీవం చేస్తాయని మనం అన్వయించుకోవాలి.

ఎస్.విధుబాల చెన్నై

** వాయువ్యం గేటు స్థానంలో స్థలం పెరగవచ్చా?*

వాయువ్యం చతురస్రం, దీర్ఘచతురస్రాలలో ఏదో ఒక రీతిలో పెరగవచ్చు. అందుకు అభ్యంతరం లేదు.

ఆర్.శ్వేతాదేవి విజయవాడ

** ఈశాన్యంలో త్రాగునీటి బోరు విఫలమైతే ఏ దిక్కులో బోరు వేసుకోవాలి?*

తూర్పు, ఉత్తర ఈశాన్యాల తర్వాత పశ్చిమంలో బోరు వేసుకోవచ్చు. దక్షిణం ఎప్పుడూ నిషిద్ధం. నైరుతి, వాయువ్య, ఆగ్నేయాల్లో కూడదు.

పి.శ్రావణి నాయుడుపేట

** వాస్తులో 'అంగారక గ్రహం' గురించి చెప్పండి?*

అంగారకుడు (కుజుడు) మొదట జీవరాశిని, నదుల్ని కలిగి భూమి పుత్రుడుగా పేరు పొందాడు. కాలక్రమంలో అది నిర్జీవ గ్రహమయింది.

ఎస్.ఎ.మహర్షి చిత్తూరు

** భూమి వేడెక్కడం ఎలా జరుగుతుంది? వాస్తుశాస్త్రంలో హెచ్చరికలున్నాయా?*

భూమి అయినా గ్రహమైనా వాస్తు చెప్పిన పంచభూతాలు గతి తప్పినప్పుడు శీతోష్ణాలు విజృంభిస్తాయని వాస్తుశాస్త్ర సూక్తం.

టి.భానుప్రసాద్ కడప

** చెట్లు తూర్పు, ఉత్తరాల్లో ఎందువల్ల ఉండకూడదు?*

సూర్యోదయాస్తమయాల్లో సూర్య రశ్మి ప్రవేశాన్ని, వాయు ప్రసారాన్ని చెట్లు నిరోధిస్తాయి కాబట్టి శాస్త్రవేత్తలు అలా చెప్పారు.

కవిత

"అవకాశవాదం"

అవకాశవాదం – ఈ భారతావనిలో
ఈనాడు క్రొత్తేంకాదు – అందరూ విస్తుపోవడానికి
అది అనాదిగా రాజకీయాలలో
రాజకీయులలో వస్తున్న ఆచారమే
అది అనాచారమని కూడా – అనరాదు
ఎందుకంటె – ఎవరికి – ఎక్కడ
లాభదాయకంగా ఉంటుందో – వారు – అక్కడ
పొత్తు కుదుర్చుకుంటారు – ఎన్.టి.ఆర్
ఎలుగెత్తి పిలుస్తున్నా – చంద్రబాబు వైపుకు
మునుపు పరుగెత్తిన తెలుగుదేశం అన్నలు ఎందరో.
ఇటీవలే ములాయంసింగ్ – యాదవ్
సమాజ్‌వాది పార్టీ – యూపీఏకు వత్తాసు
పలికి – కాంగ్రెసు ప్రభుత్వాన్ని – కేంద్రంలో
నిలపడం – ఇందుకు నిదర్శనం (అనుకుంటే పొరపాటు)
మునుపు ఎన్నికల్లో కాంగ్రెస్, ఉభయ
కమ్యూనిస్టులు – కలిసి మద్దతు తెలుపుకున్నారు
తెలుగుదేశం – భా.జా.పాతో చెలిమి చేసింది.
కానీ ఎన్నికల్లో ఫలితాలు తారుమారై – తెలుగుదేశం
భా.జా.పా ఓటమి చవిచూశాయి – విడిపోయాయి
సిద్ధాంతపరంగా – కాంగ్రెస్ – కమ్యూనిస్టులు
ఏకం అయ్యారు – అలా తమ తమ లాభం కోసం
సిద్ధాంతాలకు తిలోదకాలిచ్చే – పార్టీలతో – పొత్తు
పెట్టుకున్నారంటే – కమ్యూనిస్టులు – అవకాశ
వాదులే – అనుకోవాలి – అలా రాజకీయాల్లో
నిరంతర సాన్నిహిత్యం – నిరంతర శతృత్వం
ఉంది అనుకుంటే – అది భ్రమ మాత్రమే
ఈనాడు సమాజ్‌వాదీ, కాంగ్రెసుతో కలవడం
ఏమంత – ఆశ్చర్యకరమైన విషయం కాదు
ఆర్భాటం చేయడానికి....

– టి.కృష్ణమాచారి, MA., నెల్లూరు.

ఇందిర క్రాంతిలో

స్వయం సహాయక సంఘాల సభ్యుల బీమాకు తూట్లు!

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం ఏ పథకం ప్రవేశ పెట్టినా వాటికి ఆదిలోనే తూట్లు పడుతుంటాయి. ఫలితంగా సంక్షేమ పథకాలు లబ్దిదారులకు చేరకపోగా, ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరకుండా పోతుంటాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పలు పథకాల అమలుకు శ్రీకారం చుట్టింది. ఇందిరక్రాంతి పథకం ద్వారా పెన్షన్లు, పొదుపు గ్రూపులకు నేరుగా రుణాలు మంజూరు, ఇందిరమ్మ పథకం ద్వారా పక్కాగృహాల నిర్మాణం, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా సంవత్సరానికి వంద రోజులు కూలీ పనులు కల్పించడం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత వైద్య సేవలు అందించడం తదితర పథకాలు అమలు చేస్తుంది. పై పథకాలన్నింటిలో కూడా భారీ స్థాయిలో అవినీతి, అక్రమాలు జరిగాయి. ఇందుకు బాధ్యులైన వారిపై అధికారులు చర్యలు కూడా తీసుకోవడం జరిగింది. తాజాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఇందిరక్రాంతి పథం స్వయం సహాయక సంఘాల సభ్యులకు బీమా పథకాల అమలుకు శ్రీకారం చుట్టాయి. ఇందిర బీమా యోజన, జనశ్రీ యోజన బీమా పథకాలను ప్రకటించడం అందరికీ తెలిసిందే. ఈ రెండు బీమా పథకాల గురించి గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలన్న నిబంధన కూడా వుంది.

బీమా పథకాల లక్ష్యాలను గ్రామస్థాయిలోని పొదుపు గ్రూపు సభ్యులకు వివరించి, వీటిపట్ల పూర్తి అవగాహన కల్పించాల్సిన సంబంధిత నిర్వాహకులు ఆ దిశగా ఎక్కడా కార్యక్రమాలు నిర్వహించిన దాఖలాలు కనిపించడం లేదు. ఇందిర బీమా పథకం గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలుగా వున్న పొదుపుగ్రూపు సభ్యులకు వర్తింప చేయాల్సి వుంటుంది. ఇందుకు కేంద్ర ప్రభుత్వం వంద రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం వంద రూపాయలు ఇన్సూరెన్సు కంపెనీలకు ప్రీమియంగా చెల్లిస్తాయి. సభ్యురాలు కేవలం పది రూపాయలు చెల్లిస్తే సరిపోతుంది.



నెల్లూరులోని ఇందిర క్రాంతి పథం కార్యాలయం.

జనశ్రీ బీమా యోజన పథకం ద్వారా పొదుపు గ్రూపు సభ్యురాలితో పాటు ఆమె భర్తకు కూడా వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొంది. ఇందుకు భార్య, భర్తలు ప్రీమియంగా 160 రూపాయలు చెల్లించాల్సి వుంటుంది. ఈ ప్రీమియం వ్యక్తిగతంగా కాకుండా ఒక మండలంలోని పొదుపు గ్రూపు సభ్యులందరూ మండల సమాఖ్య ద్వారా ఇన్సూరెన్సు కంపెనీకి చెల్లించాలి. ఇందిర బీమా పథకం ద్వారా సభ్యురాలి ఒకరికి మాత్రమే బీమా వర్తిస్తుండగా, జనశ్రీ బీమా యోజన ద్వారా సభ్యురాలు, సభ్యురాలు భర్తకు వర్తిస్తుంది.

ఇందిర బీమా పథకం మే నెల నాటికి కాలపరిమితి ముగియగా, జనశ్రీ బీమా యోజన పథకానికి జూలై నెలాఖరు వరకు కాలపరిమితిగా నిర్ణయించారు. ఇందిర బీమా పథకం గురించి ప్రచారం లేకపోవడంతో కొద్ది మంది మాత్రమే బీమా పథకంలో చేరగలిగారు. సమాచారం లేని సభ్యులు, అధికారులు, సంఘబంధం నిర్వాహకుల వైఖరిపై తప్పుపట్టే పరిస్థితి ఏర్పడింది. జనశ్రీ బీమా యోజన పథకం ప్రీమియంగా 160 రూపాయలు చెల్లించాల్సి వున్నా కొన్ని గ్రామాలలో సంఘబంధం అధ్యక్షురాళ్లు సభ్యుల నుంది 250 రూపాయలు వసూలు చేస్తున్నారు.

ఇందిరాక్రాంతి పథంలో విధులు నిర్వహించే ఎపిఎం, కమ్యూనిటి కో - ఆర్డినేటర్లు గ్రామీణ ప్రాంతాల వైపు కన్నెత్తి కూడా చూడడంలేదు. కేవలం జిల్లా, మండలస్థాయి సమావేశాలకే పరిమితమై గ్రామస్థాయి ఇందిరాక్రాంతి పథం కార్యక్రమాలు, పథకాల అమలు గురించి విస్మరిస్తున్నారు. దీంతో పొదుపు గ్రూపు సభ్యులకు పూర్తి సమాచారం, వివరాలు తెలియక సంఘబంధం నిర్వాహకులు చెప్పిన విధంగా నడుచుకోవాల్సి వస్తుందంటూ వాపోతున్నారు. గ్రామీణ ప్రాంతాలలోని మహిళలను చైతన్య వంతులను చేస్తారని భావించిన సంఘమిత్ర, సంఘబంధం అధ్యక్షురాళ్లే సభ్యులను మోసగిస్తున్నారు.

ఇందిరాక్రాంతి పథం జిల్లాస్థాయి అధికారులు బీమా పథకాల అమలుపై దృష్టి కేంద్రీకరించకుంటే ఇవికూడా ప్రజలకు దక్కకుండా పోయే ప్రమాదం వుంటుంది. బీమా పథకాల ప్రీమియంను అధిక మొత్తంలో వసూలు చేస్తున్న సంఘబంధం నిర్వాహకులపై చర్యలు తీసుకొని ప్రతి ఒక్క పొదుపు గ్రూపు సభ్యురాలు బీమా పథకంలో చేరే విధంగా కృషి చేయాల్సిన అవసరం వుంది.

ముందుకు కదలని ఇందిరమ్మ!

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ఇందిరమ్మ పక్కా గృహాల నిర్మాణ పథకం ఆశించిన మేర ముందుకు కదలడం లేదు. ప్రజాప్రతినిధుల ఉదాసీన వైఖరి, అధికారుల నిర్లక్ష్యం కారణంగా పక్కాగృహాల నిర్మాణాలు పునాదులకే పరిమితమైపోయాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గర నుంచి జిల్లా కలెక్టర్ వరకు వారానికోసారి సమీక్షా సమావేశాలు నిర్వహిస్తుంటారు. ప్రతి సమావేశంలోనూ ఇందిరమ్మ గృహాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశిస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం స్పందించడం లేదు.

మొదటి, రెండవ విడతలలో మంజూరు చేసిన పక్కాగృహాలు నేటికీ పూర్తి కాకుండా అసంపూర్తిగానే వున్నాయి. మూడవ విడత కింద ఎంపిక చేసిన పంచాయితీలలో ఇంతవరకు అర్హులైన లబ్దిదారుల ఎంపిక పూర్తి కాలేదు. అర్హులైన లబ్దిదారులకు ఫోటో కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టలేదు. మండల కేంద్రాలలో ఫోటో కార్డుల జారీకి అవసరమైన బి.పి.ఎల్ కేంద్రాలను ఇంకా ప్రారంభించ లేదు. పక్కా గృహాల నిర్మాణంతోపాటు ఇళ్ల స్థలాలు లేని వారిని గుర్తించి స్థల సేకరణ ప్రక్రియ చేపట్టాల్సివున్నా ఎందుకో అధికారులు ఆ దిశగా ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. మండలాల వారీగా ఇళ్లస్థలాలు లేనివారు ఫోటోకార్డులు, పట్టాలు పంపిణీ చేయాల్సిన వారి వివరాలను సేకరించడంతోపాటు పెండింగులో వున్న పనులను పూర్తిచేసి, పొజిషన్ సర్టిఫికేట్లు అందజేసి, గృహ నిర్మాణాలను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ పదే పదే ఆదేశించినా ఫలితం కనిపించడం లేదు.


ప్రగతిలేని పథకమిది.

పక్కా గృహాలకు అవసరమైన మెటీరియల్స్ దొరకక ఒకప్రక్క లబ్దిదారులు పలు ఇబ్బందులు పడుతున్నా తమకేమీ సంబంధంలేదన్న విధంగా ప్రవర్తిస్తున్నారు అధికారులు. మరోప్రక్క లబ్దిదారులకు సిమెంటు పంపిణీ చేసే దగ్గర నుంచి బిల్లులు మంజూరు చేసే వరకు వర్కు ఇన్స్‌పెక్టర్లు వంద నుంచి 500 రూపాయల వరకు లంచాలు తీసుకొంటున్నారు.

లంచాలు ఇవ్వకుంటే బిల్లులు మంజూరు చేయరన్న నెపంతో గ్రామ సర్పంచ్‌లే లబ్దిదారుల నుంచి లంచాలు ఇప్పిస్తున్నారు. జూన్ 25 నుంచి జులై 15 వరకు ఇంటింటా ఇందిరమ్మ మూడవ విడత కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రయివేటు వ్యక్తుల ద్వారా నిర్వహించడంతో తూతూ మంత్రంగా జరిగింది.

ఇప్పటికైనా అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ పక్కా గృహాలను పూర్తిచేయాల్సిన అవసరం వుంది.

ముమైత్ వెళ్లిపోతోంది!



టమీగర్ల్‌గా తెలుగు పరిశ్రమలో ప్రవేశించి హీరోయిన్‌గా మారిన ముమైత్ ఖాన్‌కు ప్రేక్షకుల్లో ప్రత్యేక గుర్తింపు వుంది. అటువంటి ముమైత్‌ఖాన్ ఇప్పటికే ఒప్పుకొన్న మూడు చిత్రాల్లో నటించి ముంబాయి వెళ్లిపోతానంటుంది. ఎందుకిలాంటి నిర్ణయం తీసుకొన్నారంటే... నా మీద పత్రికల్లో, వెబ్‌సైట్లలో ఇష్టమొచ్చినట్లు వ్రాస్తున్నారు. మొన్నటికి మొన్న నాపై కేసు నమోదైనట్లు టివిల్లో స్క్రోలింగ్ వచ్చింది. నన్ను సంప్రదించకుండా ఎలా వేస్తారు? వీటిని భరించలేకున్నాను. అందుకే ముంబాయి వెళ్లిపోవాలనుకొంటున్నాను. ఎక్కడో పాకిస్తాన్ నుంచి పొట్టపోసుకొను వస్తే మనసారా ఆదరించిన తెలుగు ప్రేక్షకులు నా పాలిట దేవుళ్లు; వాళ్లను ఈ జన్మలో మరవనంది.



తెలుగులో కథలేవీ?

మిళ చిత్ర పరిశ్రమలో వరుస విజయాలు సాధిస్తున్న హీరో విశాల్ తెలుగు యువకుడు. ఆయన అక్కడ నటించిన చిత్రాలు పందెం కోడి, పొగరు, భరణి, భయ్యా పేర్లతో తెలుగులో అనువదించగా బాగానే ఆడాయి. తొలిసారిగా ఆయన ద్విభాషా చిత్రం సెల్యూట్‌లో నటిస్తుండగా, డైరెక్ట్‌గా తెలుగు చిత్రంలో ఎందుకు నటించలేదని అడిగాను. దీనికి సమాధానంగా పలువురు తెలుగు దర్శకులు నా దగ్గరకు వచ్చి కథలు చెప్పారు. అయితే అవి నాకు నచ్చలేదు. అదేమిటో మంచి కథలు తెలుగు దర్శకులు చెప్పలేక పోతున్నారు. మంచి కథ చెబితే డైరెక్ట్‌గా తెలుగు చిత్రంలో నటిస్తానన్నాడు. విశాల్‌ను ప్రేమ ముచ్చట్లు గూర్చి అడిగితే దేశంలో ఎన్నో సమస్యలున్నాయి. వాటితో పోల్చుకుంటే తన ప్రేమ వ్యవహారం చిన్నదని తెలివిగా చెప్పి తప్పించుకొన్నాడు.

అందానికి బిపాస చిట్కాలు



నటిగా రాణిస్తూనే పాటలంటే కొన్ని చిట్కాలు పాటించాలని ఈమధ్య హైదరాబాద్ వచ్చినప్పుడు ఆసియా ఖండంలో అందగత్తె సినీనటి బిపాసబసు చెప్పింది. నటిగా ఎక్కువ కాలం రాణించాలంటే తప్పకుండా శరీరాన్ని అందంగా, ఆరోగ్యవంతంగా వుంచుకోవాలి. భారతీయ మహిళ సహజంగానే అందగత్తె ఆ అందాన్ని మరింత విస్తరించుకోవేందుకు శరీరాన్ని స్వాధీనంలో పెట్టుకోవాలి. నావరకైతే ఈ విధానం చాలా ఉపయోగకరమైందనే అంటాను. శరీరాకృతి పలు విధాలుగా మలచుకోవడం అనేది మన చేతుల్లో వున్నప్పుడు పాత్రలకు తగ్గట్టుగా మనల్ని మనం మలచుకోవచ్చు. దీనిద్వారా ఆయా పాత్రలకు న్యాయం చేసిన వారమవుతామంది.

చీర కట్టడం కష్టం



శ్రీకళ్యాణం, చందమామ చిత్రాల్లో హీరోయిన్‌గా నటించిన కాజల్‌కు ఏకంగా చిరంజీవి కుమారుడు రామ్‌చరణ్ తేజ సరసన నటించే ఛాన్స్ దొరికింది. ప్రస్తుతం ఈమె తమిళంలోనూ పలు చిత్రాల్లో నటిస్తూ బిజీగా వుంది. షూటింగ్ గ్యాప్‌లో పిచ్చాపాటీగా మాట్లాడుతూ దక్షిణాది నాకు బాగా అచ్చొచ్చింది. ఎప్పుడూ ఇబ్బంది అనిపించ లేదు. ఇక్కడ ప్రతి ఒక్కరూ గౌరవంగా మసలు కుంటారు. ఆప్యాయంగా పలకరిస్తారు. చక్కటి సహకారం కూడా అందిస్తారు. దక్షిణాది దర్శకులు చీర కట్టుకోవాలని డిమాండ్ చేస్తారు. అది సాధారణ విశేషమే. ఈ చీరకట్టుకోను నాబోటి ముంబాయి హీరోయిన్లు నానా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. నేనొకసారి షూటింగ్‌లో డ్యాన్స్ చేస్తూ చీర తట్టుకొని క్రింద పడిపోయాను. ఆడవాళ్లకు చీరే అందం. కానీ అది కట్టుకోవడం కష్టమంది కాజల్.

ఛార్మి చిన్ని కోరికలు...



అందం, అభినయం కలగలసిన కుందనాల బొమ్మ ఛార్మి. మంత్ర చిత్రం విజయం తర్వాత పలు తెలుగు చిత్రాల్లో ఆమె నటిస్తూ బిజీగా వుంది. షూటింగ్ గ్యాప్‌లో ఈమెను కలిసి మనసులో ముచ్చట్లు చెప్పమంటే; చిరంజీవి, మహేష్ బాబు, పవన్‌కళ్యాణ్‌ల సరసన నటించాలన్న కోరికను వ్యక్తం చేసింది. నటిగా ఎన్నో ప్రదేశాలకు వెళ్లినా అక్కడి వంటకాలను రుచి చూసినా తనకు ఆంధ్రా భోజనమే ఇష్టమంది. పప్పు, ఆవకాయ, అప్పడం, ఉలవచారు వుంటే చాలు. ఇంకేమీ అక్కరలేదు. ఇంత వరకు నేనెవర్నీ ప్రేమించలేదు. నిజం చెప్పాలంటే ప్రేమించే తీరిక కూడా నాకు లేదు. నటిగా బిజీగా వున్నాను. హీరోల్లో ఎన్టీఆర్, క్రికెటర్లలో ధోని అంటే ఇష్టమంది.



ఉల్లాసంగా... ఉత్సాహంగా వుంది!

ప్రేమకథా చిత్రాన్ని మనసును తాకేట్లు తీస్తే ఆ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారు. తొలిప్రేమ చిత్రం తర్వాత హిట్ కోసం పరితపిస్తున్న దర్శకుడు కరుణాకరన్ కోరిక తీర్చిన చిత్రమే ఉల్లాసంగా... ఉత్సాహంగా. ఈ చిత్రాన్ని కన్నడ పరిశ్రమలో ప్రముఖ నిర్మాతలు టివి సోము, టిఎన్ రంగనాథ్ కలసి తీశారు. మంచి కథను ఎంచుకొన్న నిర్మాతలు తమ కుటుంబీకుడు నూనూగు మీసాల యువకుడు యశ్ సాగర్‌ను హీరో చేసి ఖర్చుకు ఏ మాత్రం వెనుకాడకుండా ముందుకు సాగారు. లవ్, కామెడీ, సెంటిమెంట్ వంటి అంశాలన్నీ ఉల్లాసంగా... ఉత్సాహంగా చిత్రంలో సమపాళ్లలో కుదిరాయి. సూపర్‌హిట్ అయిన పాటలు, దీనికి సహకరించిన సంగీత దర్శకుడు జి.వి.ప్రకాశ్‌కుమార్‌ను ప్రత్యేకంగా చెప్పుకోవాలి. అనంత్ శ్రీరామ్ మంచి సాహిత్యంతో ఈ చిత్రంలో పాటలు వ్రాశాడు. వు...హా పాటకు వెస్టర్న్ బాణీలు కూర్చుకుంటే బాగుండేదేమో? ఈ సినిమా కథ నాలుగు లైన్లు. కానీ దర్శకుడు కరుణాకరన్ మనసుపెట్టి వ్రాసుకొన్న స్క్రీన్‌ప్లే వల్ల చిత్రం ఎక్కడా విసుగనిపించదు. హీరోయిన్ స్నేహ ఉల్లాల్‌ను తెరపై చూపే సన్నివేశం తొలిప్రేమ చిత్రాన్ని తలపింపజేసినా ఐ.ఆండ్రూ కెమెరా చిత్రీకరించిన తీరు అద్భుతంగా వుంది. బ్రహ్మానందం యోగా శిక్షణ, సునీల్ లక్షరూపాయల సహాయం, వేణుమాధవ్ ఘరానా మోసం, సునీల్‌శెట్టి ఒంటికి టపాసులు చుట్టుకొని పండించే హాస్యానికి పొట్ట చెక్కలయ్యేలా నవ్వక తప్పదు. హీరో, హీరోయిన్లు చిత్రం చివరన కలకత్తా హౌరా బ్రిడ్జిపై కౌగిలించుకొని ఒకటయ్యే సన్నివేశం నయనానందకరం. చింతపల్లి రమణ ఈ చిత్రంలో హీరోను హీరోయిన్ చేత నసగాడు, పోరా పోరంబోకు అని సుతిమెత్తగా తిట్టించాడు. అదేవిధంగా ఫ్రెండ్ అనే అమ్మాయి మీద ప్రేమ పుట్టదు. నిన్ను తలచుకొంటే నా మనసు సీతాకోకచిలుక అవుతుంది. నిన్ను చూస్తే ఆకాశంలో చందమామలా అనిపిస్తావు వంటి మాటలు యువతీ, యువకులను తుళ్లింపజేస్తాయి. ఉల్లాసంగా... ఉత్సాహంగా, ఎంత అందమో, చకోరి... ఓ చకోరి, మాటి మాటికి మనసు మందుతుంది చూడే, నువ్వేనువ్వే కావాలని చరణాలతో సాగే పాటలు బాగున్నాయి. హీరో యశోసాగర్ కష్టపడి నటించినా హీరోయిన్ స్నేహా ఉల్లాల్ వంటి అందగత్తె సరసన అతను నప్పలేదు. కొన్ని సన్నివేశాల్లో హీరోకు కాస్త గూని వున్నట్లు కన్పిస్తుంది.

చిత్రకథ లోనికి వెళ్తే నెల్లూరు భూస్వామ్య కుటుంబీకుడు (ప్రసాద్ బాబు) కుమార్తె ధనలక్ష్మి (స్నేహా ఉల్లాల్). ఆమె తల్లి చనిపోవడంతో ధనలక్ష్మిని అపురూపంగా పెంచుతాడు ప్రసాద్‌బాబు. ధనలక్ష్మి పినతల్లి (కవిత) దీన్ని చూసి తట్టుకోలేక పోతుంది. నాల్గవ తరగతిలో తన క్లాస్‌మేట్ అయిన బాలాజీ అంటే ధనలక్ష్మికి ఎంతో ప్రేమ, అభిమానం. కొన్నాళ్లకు ప్రసాద్‌బాబు చనిపోతాడు. ఈ సమయంలోనే బాలాజీ తండ్రికి నెల్లూరు నుంచి బదలీ అయిపోతుంది. కుమార్తె పేరిట 50కోట్లు, తన పేరిట 50 లక్షలు వ్రాయడంతో కవిత రగిలిపోతుంది. పదవతరగతిలో స్టేట్ ఫస్ట్ వచ్చిన ధనలక్ష్మిని చదువు కొనసాగించకుండా బ్రేక్ వేయించి పెళ్లి చేయాలనుకొంటుంది. ఈ సమయంలో ఇంటి నుంచి పారిపోయి వచ్చే ధనలక్ష్మి హైదరాబాద్‌లోని తన స్నేహితురాలి రూమ్‌లో తలదాచుకొంటుంది. ఈ కాలనీలో అల్లరి చిల్లరగా తిరిగే గ్యాంగ్‌లీడర్ అరవింద్ (యశోసాగర్) యోగా క్లాస్‌కు వెళ్తుండే ధనలక్ష్మిని చూసి కళ్లు తిరిగి పడిపోతాడు. అప్పటి నుంచి ఆమె కళ్లలో పడను నానా హైరానా పడతాడు. అరవింద్‌ను తప్పించుకోను ధనలక్ష్మి మిత్రురాలు ఆమెకు ఎమ్మీషియా వ్యాధి వుందని చెబుతుంది. అయినా అతను ధనలక్ష్మిని వదలడు. పట్టువదలని అరవింద్‌కు ధనలక్ష్మి అసలు విషయం చెబుతుంది. తాను చిన్నప్పటి నుంచి బాలాజీని ప్రేమిస్తున్నానని.. అందువల్ల ఫ్రెండ్‌షిప్‌ను కొనసాగించమంటుంది. ఇంతలో ధనలక్ష్మి ఆచూకీ తెలిసిన కవిత మనుషులు అరవింద్ ఇంటిపై దాడికి దిగుతారు. ఆమెను తమతో తీసుకెళ్లే సమయానికి అరవింద్ పోలీసులను తీసుకొచ్చి ఆ గండం నుంచి రక్షిస్తాడు. నారాయణరావు (చంద్రమోహన్) తన కుమారుడు అరవింద్‌ను కలకత్తాలో స్థిరపడ్డ తన బంధువు మల్లిబాబు (సునీల్) దగ్గరకు వెళ్లమంటాడు. ధనలక్ష్మికి తాను కలకత్తాలో వున్నట్లు బాలాజీ నుంచి ఫోన్ వస్తుంది. ఇద్దరు కలసి ఒకే ట్రైన్‌లో కలకత్తా బయలు దేరుతారు. రైలు ప్రయాణంలో కథ కీలక మలుపులు తిరుగుతుంది. ధనలక్ష్మి మనసు అరవింద్ వైపు మొగ్గుతుంది. కలకత్తాలో బాలాజీ, కవిత సృష్టించిన అద్దె ప్రేమికుడని ధనలక్ష్మికి తెలుస్తుంది. తను బాలాజీని కలవక ముందే అరవింద్ పట్ల ప్రేమను వ్యక్తంచేసి వుంటే బాగుండేదన్న భావనలో ధనలక్ష్మి తిరుగు పయనమవు తుంది. హౌరాబ్రిడ్జిపై ఆమె కారును ఆపిన అరవింద్ తన హృదిలోని ప్రేమనంతా చెబుతాడు. దీంతో ఆమె అరవింద్‌ను మనసారా హత్తుకోవడంతో చిత్రం ముగుస్తుంది.

అల్లూరు రహీం

డిసిసి నియామకాల జాబితా వెలుగుచూసేదెప్పుడు?

పిసిసి అధ్యక్షుడు డి.శ్రీనివాస్‌కు, ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి మధ్య అంతరం, అగాధం వలె మారి పోతున్నది. ఆయన ఎద్దం అంటే, ఈయన తెద్దెం అనే పరిస్థితులు నెల కొంటున్నాయి. నిజానికి డి.శ్రీనివాస్ నియామకం జరిగిన రోజే, అధిష్టానం వుద్దేశం అదే అనే అభిప్రాయం ప్రచార మైంది. రాష్ట్రంలో వైఎస్‌కు తిరుగు లేదనే ధోరణి వాతావరణం ప్రబలితే, తమ ఆధిపత్యానికి ముప్పు తప్పదని భావించి, కొంతలో కొంత చెక్ పెట్టడా నికి ఢిల్లీ పెద్దలు ఒక వ్యూహం ప్రకా రమే డిఎస్‌ను రంగంలోకి దించారని అనుకున్నారు. అయితే అటు ముఖ్య మంత్రి, ఇటు ఆయన అనుచరులు ఈ వాదనను తేలిక పరచడానికి ప్రయత్నం చేశారు. డిఎస్ పేరు వైఎస్ చెప్పక పోయినా, ఇద్దరి మధ్య పూర్తిస్థాయి అవగాహన, సహకారం వున్నాయని; రాష్ట్ర వ్యవహారాల వరకు వైఎస్‌దే అంతిమ నిర్ణయమని ఘంటాపథంగా చెప్తూ వచ్చారు. కొద్ది రోజులు ఇది నిజమే అన్పించింది కూడా. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు.

డిసిసి అధ్యక్షుల నియామకంలో ఇద్దరి మధ్య తీవ్రస్థాయి విభేధాలు పొడసూపుతున్నాయి. ప్రభుత్వ నిర్వ హణ, అధికారిక పదవుల నియామకం, మంత్రిత్వాల వంటివి మాత్రమే ముఖ్య మంత్రి స్వేచ్ఛకు పరిమితమని; పార్టీ పదవులు, పెత్తనం తన స్వాతంత్ర్యమని గట్టిగా వాదిస్తున్నాడు డి.శ్రీనివాస్. దానికి తగినట్లే దాదాపుగా అన్ని జిల్లాలలో డిసిసి అధ్యక్షుల మార్పు తల పెట్టాడు. ముఖ్యమంత్రికి స్వంత అను చరగణం వున్న జిల్లాలలో కూడా ఆయన చెప్పిన పేర్లను పక్కన పెట్టి, తన వారిని గద్దె ఎక్కించాలని చూస్తు న్నాడు. అందుకోసం కొంత పార్టీ ప్రయోజనాలకు విరుద్ధంగా నడవవల్సి వచ్చినా డిఎస్ వెనుకాడడం లేదు. గుంటూరు జిల్లాలో సింగం బసవ పున్నయ్య పేరు ప్రతిపాదించాడు పిసిసి అధ్యక్షుడు. ఆయన వయస్సు వుడిగిన

పార్టీలో సిఎం పెత్తనానికి డిఎస్ ససేమిరా.

వృద్ధనేత. ఎన్నికల సమయంలో అటు వంటి వాడి చేతికి పగ్గాలు అప్ప చెప్తే పార్టీకి నష్టం అనేది సిఎం వాదన. అదిలాబాద్‌లో కూడా ఇదే రకం వృద్ధ కాంగ్రెస్ వాది డి.రామచంద్రారెడ్డిని ముగ్గులోకి దించారు. ఖమ్మంలో ముఖ్య మంత్రి, రేణుకా చౌదరి కల్సి వనమా వెంకటేశ్వరరావు పేరు చెప్తే, డిఎస్ మాత్రం ఒకే వ్యక్తికి రెండు పదవులు వుండకూడదని తీసి పక్కన పెట్టేశాడు. విజయనగరంలో బొత్సా అభీష్టానికి విరుద్ధంగా పెనమత్స సాంబశివరాజు పేరు తెరపైకి తెచ్చాడు. ఆయన ఇప్పటికి పదిసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సీనియర్ అయినా, ఈ అపర వయ స్సులో కూడా తనకు మంత్రి పదవి ఇవ్వలేదనే అలుకతో, రాజకీయ వైరా గ్యం అవలంభించిన వృద్ధనేత సాంబ శివరాజు.

అన్నిటికీ మించిన వివాదం, గ్రేటర్ హైదరాబాద్ సిటీ అధ్యక్షుడిగా దానం నాగేందర్ నియామకం. నాగేం దర్ అంటే సిఎంకు ఎంత ఇష్టమో తెల్సిన సంగతే. పిజెఆర్, మర్రి శశి ధర్‌రెడ్డి వంటి సీనియర్ నేతల తోక కత్తిరించి, దానం చేతికి పార్టీ పెత్తనం అప్ప చెప్పాడు ముఖ్యమంత్రి. అయితే ఇప్పుడా దానానికి పదవి ఇచ్చేందుకు డిఎస్ సుతరామూ అంగీకరించడం లేదు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన వీరప్ప మొయిలీ సమక్షంలో ఈ విషయంలో డిఎస్‌కు, కెవిపి రామచంద్రరావుకు మధ్య తీవ్రస్థాయి చర్చలు జరిగాయి. కానీ డిఎస్ ఏ మాత్రం రాజీ పడలేదు. జిల్లా వారీ, నియోజకవర్గాల పునర్విభ జన ప్రకారం డిసిసి, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులను నియమించడం తప్ప, గ్రేటర్ హైదరాబాద్ పేరిట ఒక పదవి సృష్టించడం తనకు అంగీకారం కాదని తేల్చి చెప్పేశాడు. విలేఖరులు వున్నారని కూడా చూడకుండా, కెవిపి మీద చిర్రుబుర్రులాడాడు.

ఇటువంటి వివాదాలతోనే డిసిసి అధ్యక్షుల నియామకం రెండు నెలలుగా పెండింగ్‌లో పడి పోయివుంది. ముఖ్య

కొరవ 14వ పేజీలో


నోరు జారి నాలుక కర్చుకున్న చిరు!

సిద్ధాంతులు పెట్టిన ముహూర్త వేళ వరకు తన రాజకీయ వ్యవహారాలపై నోరు తెరవకూడదన్నది చిరంజీవి వుద్దేశం. అందువల్లనే ఎందరు ఎన్ని రకాలుగా ఒత్తిడి చేసినా, బలవంత పెట్టినా పెదవి విప్పి మాట్లాడడానికి ఇష్ట పడలేదు. తన తమ్ముళ్లు, మిత్రులను మాత్రం జనం మీదకు వదలి పెట్టారు. పత్రికా విలేఖరులు, టివి ఛానళ్లు చాలా కాలం నుంచి చిరంజీవి నోటి ముత్యాలు రాలేట్లు చేయడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. అయితే, చిరంజీవి సన్ని హితులైన కొందరిని విలేఖరులు తీవ్రంగా ఒత్తిడి చేసి, ఒక్కసారి కల్సి వెళ్తామని అభ్యర్థించారట. వూరకే మాట్లాడితే ఇబ్బంది ఏమి వుందని, సరే అన్నాడు చిరంజీవి. ఇష్టా గోష్టి సమా వేశం కాబట్టి, ఇందులో ప్రస్తావనలేవీ పత్రికల్లో వ్రాయవద్దని మరీ మరీ కోరి, ఆ తర్వాత తన మనసులోని అభిప్రా యాలను వారితో పంచుకున్నాడట. ద్వారకా తిరుమలలో మొదటి సభ, ఆగస్టు మూడవ వారంలో ప్రకటన, ఎన్నికలలో 250 సీట్లు గెల్చుకొంటా మన్న అత్యాశ వంటి విషయాలన్నీ విలేఖరులతో చెప్పాడు చిరంజీవి. అయితే ఆయనకిచ్చిన మాటను కొం దరు విలేఖరులు మాత్రమే పాటిం చారు. టివి ఛానల్, వార్త దినపత్రిక విలేఖరులు వృత్తి పరమైన ఉత్సా హంతో అక్కడి విషయాలన్నీ బయట పెట్టేశారు. దానితో మొత్తం రభస

వార్త దినపత్రిక టివి9 ఛానల్ అత్యుత్సాహంతో మొత్తం బట్టబయలు.

అయిపోయింది. రాష్ట్రంలో అధికారం లోకి రావడానికి సన్నాహాలు చేసు కొంటున్న ఒక ప్రముఖ రాజకీయ పార్టీ ప్రకటనలు పేలవంగా చులకన ప్రాయంగా పత్రికలకు ఎక్కాయి. నోరు జారితే ఎంత ప్రమాదమో అర్థమై తల పట్టుకొని వున్నాడు చిరంజీవి ఇప్పుడు.

నిరుపమానసేవకు కానుక రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షునిగా ఎంపిక!





ప్రతిభ, శ్రమ రెండూ పరస్పరాశ్రితులు
రెండు దశాబ్దాలుగా పార్టీలో నిస్వార్థంగా చేసిన
సేవలతో అందరి హృదయాలను ఆకట్టుకొన్నారు.
వీటికి కానుక....

శ్రీ బీద రవిచంద్ర కు
రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షునిగా నియామకం
ఈ శుభవేళ హృదయ పూర్వక శుభాకాంక్షలు



విరపు లలితారామ్ యాదవ్
13వ డివిజన్ కార్పొరేటర్
నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్

కృష్ణపట్నం రైతులు

4వ పేజీ కొరవ

సంక్షేమం కానేరదు.

తమకు ఈ 12వేల ఎకరాలు సేకరించి ఇచ్చినందుకు, ఎకరాకు ఐదు లక్షల లెక్కన కానుక ఇచ్చేందుకు ప్రభుత్వ పెద్దలతో ఆ పారిశ్రామికులు ఒప్పందం చేసుకున్నారని వినికిడి. అంటే రైతులకు మూడు లక్షలైతే, రాజులకు ఐదు లక్షలన్న మాట. ఆ మొత్తం కొన్ని వందల కోట్ల రూపాయలౌతుంది. దానికి కక్కుర్తిపడి, రైతుల పొట్ట కొట్టడానికి సిద్ధ పడుతున్నారు ప్రభుత్వ పాలకులు.

ఓడరేవు తెచ్చేది స్వర్గమా, స్మశానమా?

ఓడరేవు వల్ల పరిసర గ్రామాలకు స్వర్గం అందివస్తుందన్నది ఆశ. కానీ ఇటువంటి పరిణామాలు చూస్తే వచ్చేది స్వర్గం కాదు, స్మశానం అన్న భయం కల్గుతున్నది. వున్న భూములన్నీ పెరుక్కొని, వూళ్లకు వూళ్లు ఖాళీ చేయించి తరిమి వేసిన తర్వాత అక్కడ స్వర్గం వస్తే ఏమి? రాకుంటే ఏమి? దానివల్ల రైతులకు ఒరిగే లాభం ఏమి వుంది? వుండే వూర్లనే వుండనిచ్చి, భూముల ధరలు పెంచి, ఉద్యోగ వసతి కల్పిస్తే, ఆదాయ మార్గాలు సృష్టిస్తే రైతులు, పల్లె జనం బ్రతుకులు మెరుగు పడతాయి. కూటి నీళ్ల ధర చేతిలో పెట్టి, వూరి నుంచి తరిమి వేస్తే వారి జీవితాలు చిందర వందరై పోతాయి.

నపుంసక నేతల పుణ్యం

నెల్లూరు జిల్లాలో పేరుకు రాష్ట్ర, జాతీయ స్థాయి నేతలున్నారు. మంత్రులు, మహా మంత్రులు వున్నారు. కానీ ఒక్కరికీ జిల్లా మీద శ్రద్ధ లేదు. ప్రజల జీవితాల పట్ల ఆసక్తి లేదు. జిల్లాలో ఒకవైపు అభివృద్ధి, మరొకవైపు భవిష్యత్తు వినాశనం జరిగి పోతున్నాయి. రెండింటి పట్ల రాజకీయవాదులు నిర్లిప్తంగా వుండి పోతున్నారు. చిల్లకూరు, కోట మండలాలలో 12వేల ఎకరాల భూసేకరణ అనేది ఎంత భయం కరమైన విషయమో చెప్పనవసరం లేదు. ఏ పారిశ్రామికవేత్త అయినా ఒక పరిశ్రమ పెట్టుకోవడానికి స్థలం కోరితే, ప్రభుత్వం సేకరించి ఇవ్వడం తప్పుకాదు. ఆ పరిశ్రమకు ఎంత స్థలం కావాలో అంచనా వేసి, ఆ పారిశ్రామికవేత్త నిజంగా పరిశ్రమ పెడతాడో, లేదో, దాన్ని పెట్టే స్తోమత అతడికి వుందో, లేదో ఆర్థిక పరిస్థితి ఏమిటో, సాంకేతిక, మార్కెటింగ్ పరిస్థితులు ఏమిటో ప్రాథమిక స్థాయిలోనైనా అధ్యయనం చేసి, ఆ తర్వాత భూమి ఇవ్వవచ్చు. కానీ ఇక్కడ జరుగుతున్నది అది కాదు. పరిశ్రమ ఏదో తెలియకుండా, పెడతారో లేదో తెలియకుండా ఖరీదైన భూములను కట్టబెట్టబోతున్నారు. రైతుల నోట మట్టి కొట్టి, సంపాదించుకున్న భూములతో ఆ తర్వాత వారు తీరికగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకొంటున్నారు. పరిశ్రమలు పెట్టే వారిని తామే ఆహ్వానించి, అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకొంటున్నారు. రైతుల భూములతో పారిశ్రామికులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించడం పారిశ్రామిక అభివృద్ధి అవుతుందా?

ఇటువంటి ఘోరాలను ప్రశ్నించడం రాజకీయ పార్టీలు, నేతల బాధ్యత. కానీ దురదృష్ట వశాత్తు మన జిల్లాలో అందుకు సంకల్పించే రాజకీయ వాది ఒక్కరూ లేరు. జిల్లాకు పెద్ద అనదగిన నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి గారు జిల్లా కంటే ఎంతో వున్నతస్థాయికి ఎదిగిపోయారు. దిగువస్థాయిలో జరిగే విషయాలు పట్టించుకొనే స్థాయి కాదు ఆయనది. మరొక జాతీయ నాయకుడు ఎమ్.వెంకయ్య నాయుడు గారి పరిస్థితీ అంతే. గత నాలుగైదేళ్లుగా స్వర్ణభారత్ ట్రస్టు సేవా కార్యక్రమాల మీద తప్ప, జిల్లా రాజకీయ వివాదాలలో కానీ, ఇతరత్రా విషయాలలో కానీ వేలు పెట్టడం లేదాయన. పాత రోజులలో అయితే ప్రభుత్వపరంగా జరిగే తప్పు ఒప్పుల మీద విరుచుక పడేవారు వెంకయ్య నాయుడు. స్వర్ణభారత్ పుణ్యాన ఆయన అందరికీ మంచిగా వుండాలనే ధోరణిలో వెళ్తున్నాడు. అందువల్ల జిల్లాలో ఏమి జరిగినా పట్టించుకోవడం లేదు ఆయన. బిజెపి పార్టీ కూడా రాను రాను నిర్వీర్యమై పోతున్నది. దాని నేతలంతా వ్యాపారాలలో మునిగి పోతున్నారు. ప్రజల సమస్యలపై వారు స్పందన చూపి ఏళ్లు వూళ్లు గడిచిపోయాయి. పేరుకు మాత్రమే రాజకీయ పార్టీ అది.

కాంగ్రెస్‌లో ఇతరత్రా నేతలు చాలా మందే వున్నారు. కేంద్ర మంత్రిణి పనబాక లక్ష్మి వున్నారు. ఢిల్లీ గద్దె మీద సుఖాశీనురాలై వున్న ఆమెకు నెల్లూరు చాలా దూరంలో వున్నట్లు కన్పిస్తున్నది. రాజధాని రాచకార్యాలకే ఆమెకు తీరిక దొరకడం లేదు. ఇక నెల్లూరుకు ఎప్పుడు రావాలి, ఎప్పుడు జనం బాధలు పట్టించుకోవాలి? రాష్ట్ర మంత్రిణి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ గారిది వేరొక రకం పోకడ. తనకు రాజకీయాలతో ప్రమేయం లేదని, రాజకీయ వివాదాలలో తాను తలదూర్చనని బహిరంగంగానే చెప్తున్నారామె. మంత్రిణిగా తనకప్పచెప్పిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహించడం తప్ప ఎన్నడూ జిల్లా గొడవలు తలకెత్తుకోలేదు. జిల్లామొత్తం నాకు అప్ప చెప్పాడు ముఖ్యమంత్రి అని గొప్పలు చెప్పుకునే మరొక మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వున్నారు. ఆయనకు జిల్లాలోని పరిస్థితులు, సమస్యలన్నింటితో సంపర్కం వుంటుంది. అందువల్ల జిల్లాకు నష్టం జరిగే సమస్యల విషయంలో తొలిగా స్పందించడం ఆయన బాధ్యత. కానీ ఆయనిప్పుడు తన మంత్రిత్వం నిలిస్తే చాలు, లోకం ఎట్లాపోతే నాకేమి అనుకొంటున్నారు.

ప్రధాన ప్రతిపక్షంగా తెలుగు దేశం పార్టీ ఇటువంటి విషయాలలో అందరికంటే ముందు వుండాలి. కానీ మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రాజకీయ నిర్వేదంలో పడి పోయినట్లు కన్పడుతున్నది. ఆయనకు తీరిక కూడా తగ్గిపోయింది. బెంగుళూరు, హైదరాబాద్ పనుల తర్వాతే నెల్లూరు మకాం. అటు ఇటు పోతూ మధ్యలో కొద్దిసేపు ఆగడం తప్ప, పూర్తి స్థాయి రాజకీయం చేసే పరిస్థితి లేదు. పైపెచ్చు ఆయనకున్న లోపం, ఆరంభ సూరత్వం. ఏ సమస్య మీద అయినా మొదలు పెట్టడంలో కొద్ది వీరావేశం చూపుతారు. ఆ తర్వాత మర్చిపోతాడు. తెలుగు గంగ కాలువల తవ్వకంలో అవినీతి, పెన్నానది నీటిని కడప జిల్లాకు తరలించుకొని పోవడం వల్ల కల్గబోతున్న దారుణ నష్టం వంటి సమస్యలన్నింటి విషయంలో ఆయన ఆరంభ సూరత్వం మాత్రమే ప్రదర్శించారు.

నెల్లూరు జిల్లాలో రాజకీయ, భూపోరాటాలకు పెట్టింది పేరు కమ్యూనిస్టులు. జక్కా వెంకయ్య గారి జీవితంలో సగభాగం వీటితోనే గడిచిపోయి వుంటుంది. కానీ ఈ మధ్య కామ్రేడ్‌లలో కూడా నిస్సత్తువ ఆవహించి వుంది. వారి కార్యకలాపాలు ఆఫీసుకు మాత్రమే పరిమితమైపోతున్నాయి. ప్రస్తుత సిపిఎం కార్యదర్శి భానురాజు నిజాయితీ, నిస్వార్థం, నిష్కల్మషం కల్గిన నేత అన్న మాట నిజమే కానీ, ఏ విషయంలోనూ చొరవ చూపే తత్వం కాదాయనది. గతంలో వలె ప్రజా వుద్యమాలు నడపడంలో కూడా ఆసక్తి చూపడంలేదు.



సింహపురి నగరంలో గృహోపకరణ రంగంలో అగ్రగాములు

గోవాని హోమ్ అప్లియన్సెస్ వారి ఆధ్వర్యములో

గొప్ప ఎగ్జిబిషన్ కమ్‌సేల్

తేది 03-08-2008 ఆదివారం ప్రారంభం

అన్ని ప్రముఖ కంపెనీల కుక్కర్లు, మిక్సీలు, గ్యాస్‌స్టౌలు, ఎలక్ట్రికల్ కుక్కర్లు, వాటర్ ఫిల్టర్స్, ఐరన్ బాక్సులు, టేబుల్ టాప్ వెట్ గ్రైండర్లు, కంపెనీ రేట్లకే లభ్యత అమ్మకము కలదు. ఇవియేగాక కంపెనీ వారు ఇచ్చే బంపర్ డిస్కౌంట్లు, బహుమతులు మరెన్నో కలవు.

ఎగ్జిబిషన్‌ను సందర్శించండి. మీ యింటికి అవసరమైన గృహోపకరణాలను తక్కువ ధరలకే పొందండి.

: ఎగ్జిబిషన్ వేదిక :

ఆనం వారి వీధి కార్నర్, కాపువీధి, నెల్లూరు.

ఫోన్ : 90000 38168, 2331086, 3292624



వైఎస్ కంట్లో

13వ పేజీ కొరవ

మంత్రి నేరుగా సోనియాగాంధీకి ఫిర్యాదు చేశారు. దానితో డిఎస్ కూడా ఢిల్లీ వెళ్లి, తన జాబితాను ఆమెకే సమర్పించి వచ్చాడు. ఇద్దరిలో ఎవరి మాటా కాదనే స్థితిలో సోనియాగాంధీ లేదు. రాష్ట్ర స్థాయిలో వైఎస్ వంటి నేతలు మరీ బలపడి పోకుండా డిఎస్ వంటి స్పీడ్ బ్రేకర్లు పై చేయడం అధిష్టానానికి ఎప్పుడూ సంతోషం కల్గించే విషయమే. అట్లని తాము సిఎంను తగ్గించే ప్రయత్నం చేస్తున్నామనే అభిప్రాయం కల్గడం కూడా సోనియాకు ఇష్టం వుండదు. వైఎస్ వల్ల వారికి చాలా ప్రయోజనాలున్నాయి. రేపటి ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు గ్యారంటీ అనుకునే ఏకైక రాష్ట్రం వైఎస్‌ది మాత్రమే కావడం గమనార్హం. అందువల్ల ఆయన మనసుకు కష్టం కలగకుండా, పగ్గాలు మాత్రం తమ చేతులలో పెట్టుకోవాలన్నది అధిష్టానం ఆలోచన. ఈ వ్యూహం ఎంత వరకు ఫలిస్తుందో, డిసిసి నియామకాల జాబితా ఎప్పటికి వెలుగు చూస్తుందో చెప్పడం కష్టంగా వుంది.

మురుగు కంపు

6వ పేజీ కొరవ

వారు ఆరు నెలల పాటు కంప్యూటర్, నర్సింగ్, మెకానిజం కోర్సులలో శిక్షణలు ఇచ్చారు. శిక్షణ పూర్తయిన తరువాత ఉపాధి కల్పిస్తామని, సర్టిఫికేట్లు అందజేస్తామన్న రెడ్డీస్ ఫౌండేషన్ నిర్వాహకులు ఆ దిశగా ఆలోచన చేయక పోవడమే కాకుండా నిరుద్యోగులను గాలికి వదిలేశారు.

నెల్లూరుముచ్చట్లు

3వ పేజీ కొరవ

జ్యోతిషంలో డిగ్రీ, పిజికి పరీక్ష!

కుప్పంలోని ద్రవిడ యూనివర్సిటీ జ్యోతిషంలో డిగ్రీ, పిజి డిప్లొమా కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తుంది. జ్యోతిషంలో బిఏ చదవను ఎటువంటి విద్యార్హత అవసరం లేదు. 18 ఏళ్లు నిండితే చాలట. దీనికిగాను దరఖాస్తు చేసుకోను చివరి తేదీ ఆగస్టు 6. ప్రవేశ పరీక్ష 24వ తేదీ నిర్వహిస్తారు. డిగ్రీ పాసైనవారు జ్యోతిషంలో పిజి డిప్లొమా కోర్సులో చేరవచ్చు. ఈ విషయమై పూర్తి వివరాలకు పి.ఎం.గోపాలాచారి, 16/1020 పొగతోట, నెల్లూరు–1 చిరునామాలోగాని 2306275 ఫోన్ నెంబరులోగానీ సంప్రదించవచ్చు.

శవాలు అమ్మేస్తున్నారు

9వ పేజీ కొరవ

సం నాలుగు శవాలు నెల్లూరు, మరో నాలుగు శవాలు కర్నూలుకు పార్శిల్ అవుతున్నాయి. దీన్ని అడ్డుకోలేరా?

పోలీసుల ప్రేమ

9వ పేజీ కొరవ

నట్లు వ్యవహరించడానికి గల కారణం ఆ విద్యాసంస్థల నుంచి ట్రాఫిక్ పోలీసులకు పెద్ద ఎత్తున ముడుపులు అందడమేనన్న విమర్శలు వ్యక్తమౌతున్నాయి.

చినుకుపడితే ఛిద్రం

9వ పేజీ కొరవ

చేయనుండడం ప్రభుత్వ నిబంధనలను ఎలా తుంగలో తొక్కుతున్నారో తేటతెల్లం చేస్తున్నది. ఇక్కడ గతంలో వున్న రెడ్డిమెస్ భవనాన్ని పడగొట్టి ఆ ప్రాంతంలో పెట్రోల్ బంకును ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు అనుమతి తెచ్చుకోవడంతో బంకు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. నిత్యం ట్రాఫిక్ రద్దీగా వుండే చోటే కాకుండా జనావాసాల మధ్య పెట్రోల్ బంకును ఏర్పాటు చేసుకోనేందుకు ప్రభుత్వ అధికారులు ఎలా పర్మిషన్ ఇచ్చారో అర్థం కావడం లేదు.

రైతుల ఆందోళన

6వ పేజీ కొరవ

పాలిట శాపంగా మారింది. ఇటీవల రైతులు ఆందోళన చేయడంతో నీటి పారుదలశాఖ అధికారులు ప్రధాన కాలువలకు తాత్కాలిక మరమ్మత్తులు చేసినా పరిస్థితి మామూలే. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు జోక్యం చేసుకొని రైతులకు మేలు జరిగేలా చివరి ఆయకట్టుకు నీరందేలా చర్యలు చేపట్టాలని రైతాంగం కోరుకొంటుంది.

ఎర్రచందనం

7వ పేజీ కొరవ

గ్రహాలకు తెలియకుండా వుండేందుకు రక్షక కవచంలా ఎర్రచందనపు పొడి ఉపయోగపడడం వినే వారికి విచిత్రమనిపించినా ఇది వాస్తవం. దీనివల్లే చైనా, జపాన్‌లలో ఎర్రచందనానికి డిమాండ్ జాస్తి. అమెరికాతో ప్రత్యేకంగా అణు ఒప్పందం మూలంగా ఇక నుంచి మనదేశం ఎర్రచందనాన్ని ఉపయోగించే స్థాయికి రాను మరింత కాలం పట్టొచ్చు. అప్పటికి మన ఎర్రచందనం అడవులన్నీ అంతరించిపోతాయేమో?

బాణసంచా తయారీ

7వ పేజీ కొరవ

ఫికేటుతో కలెక్టర్ లైసెన్సు జారీ చేస్తారు. నెల్లూరులో అక్రమ బాణసంచా తయారీదారుల నుంచి రెవిన్యూ అగ్నిమాపక శాఖాధికారులకు నెలసరి 40వేల రూపాయలు లంచంగా అందుతుండడంతో ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు. బాణసంచా తయారీలో ఎక్కువగా గిరిజనులుంటారు. వీరి ప్రాణాలంటే అధికారులకు అంత అలుసా?

పంచాయతీరాజ్

7వ పేజీ కొరవ

అధికారులు సమ్మెలో పాల్గొంటే జిల్లా వ్యాప్తంగా పరిపాలన స్తంభించడంతో పాటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ఇందిరమ్మ పక్కా గృహాల నిర్మాణ కార్యక్రమం స్తంభించి పోవడం ఖాయం.

In The Court of the Principal District Judge : Kadapa

M.V.O.P.No: 586/2007

Thimmanapalli Rama Devi
W/o Late Venkata Subbaiah,
Resident of Porumamilla Town & Mandal,
Kadapa District and 3 Others... Petitioners

Vs

R3) Shaik Rasool, S/o Ghouse Saheb, Driver of Lorry bearing No.AP21-U-5729,
Karatampadu Village, Atmakur Mandal,
Nellore District... Respondent No.3

NOTICE

పై నెంబరు M.V.O.P.లో తిమ్మనపల్లి వెంకట సుబ్బయ్య 24.12.2005వ తేదిన Motor Accidentలో చనిపోయినందున అతని భార్య, బిడ్డలు మరియు తల్లి నష్టపరిహారము కొరకు మీపైన పై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసుమూలగాను 11.8.2008వ తేదికి వాయిదా వున్నది. కావున మీరు స్వయముగాగానీ, వకీలు ద్వారా గాని సదరు వాయిదాకు ఉదయం 10.30గంటలకు పైకోర్టు నందు హాజరై అక్షేపణలున్నయెడల తెలుపుకోవలసినది. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా : 11-08-2008

// కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

G. రామలింగారెడ్డి, B.A., L.L.B.,
పిటీషనర్ల తరపున న్యాయవాది. కడప

కృష్ణపట్నం పోర్టు ప్రారంభం... ఆనందకరం!

అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన కృష్ణపట్నం పోర్టును ఈ నెల 17వ తేది యుపిఏ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ లాంఛనంగా ప్రారంభించారు. 18 నెలల వ్యవధిలో 1300 కోట్ల రూపాయల వ్యయంతో నాలుగు బెర్తుల నిర్మాణం చేపట్టడం జరిగింది. సివిఆర్



జిల్లాకు గర్వకారణం!


జిల్లాలో కృష్ణపట్నం పోర్టు నిర్మించడం గర్వకారణం. పోర్టు నిర్మాణం వల్ల జిల్లా అభివృద్ధి చెందడంతోపాటు, నిరుద్యోగులకు ఇక్కడ ఉపాధి కూడా దొరుకుతుంది. పోర్టు నిర్మాణం కోసం



రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి తమ వంతు కృషిచేయడం అభినందనీయం.

రమణయ్య,
నెల్లూరు.

గ్రూప్ పర్యవేక్షణలో నవయుగ ఇంజనీరింగ్ కన్‌స్ట్రక్షన్స్ పోర్టు నిర్మాణ పనులు చేపట్టింది. ప్రస్తుతం కృష్ణపట్నం పోర్టు ద్వారా ఇనుప ఖనిజం ఎగుమతి జరుగుతుండగా, భవిష్యత్‌లో బొగ్గు, ఇతర సామగ్రి దిగుమతి చేసుకునే విధంగా పనులు జరుగుతున్నాయి. కృష్ణపట్నం పోర్టు నిర్మాణం తొలిదశ ప్రారంభం కావడం పట్ల ఈ ప్రాంత ప్రజలతోపాటు పారిశ్రామిక వేత్తలు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కృష్ణపట్నం పోర్టుకు ఇప్పటికి దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. కృష్ణపట్నం పోర్టును ప్రారంభించేందుకు వచ్చిన సోనియాగాంధీ జిల్లాతోపాటు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు చెందిన పారిశ్రామికవేత్తల నుద్దేశించి మాట్లాడారు. ఈ విషయమై వివిధ రంగాలలో స్థిరపడ్డ ప్రముఖుల అభిప్రాయాలను దిగువనిస్తున్నాం.



అంతర్జాతీయ గుర్తింపు!

కృష్ణపట్నం పోర్టుకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది. మంచి గుర్తింపుతోపాటు ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెంది నిరుద్యోగులకు పోర్టులో ఉపాధి కూడా లభించే అవకాశం వుంది. కృష్ణపట్నం ఓడరేవు నిర్మాణం మొదటిదశ పనులు తక్కువ సమయంలో పూర్తి చేయడంలో యాజమాన్యం తీవ్ర కృషి చేసింది.

వెంకటరత్నం, సర్పంచ్, కృష్ణపట్నం

పారిశ్రామికవేత్తలు రావాలి!

కృష్ణపట్నం పోర్టు నిర్మాణం జరిగిన విధంగా ఇతర పరిశ్రమలను స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి. ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల భాగస్వామ్యంతో మరింత అభి



వృద్ధి పనులు జరుగుతాయి. ప్రజలకు నష్టం కలగకుండా పరిశ్రమలు ఏర్పాటు జరగాలి. కృష్ణపట్నం పోర్టు నిర్వాహకులకు అన్ని విధాలుగా సహాయం అందించాలి.


రాగాల వెంకటేశ్వర్లు,
ఆదర్శ గ్రామ కమిటీ సభ్యుడు, కృష్ణపట్నం

ప్రజాస్వామ్యం పరిహాసాల పాలయ్యింది!

అమెరికాతో అణు ఒప్పందం చేసుకొనేందుకు కేంద్రంలోని మన్మోహన్‌సింగ్ సర్కార్ ముందుకు రావడంతో యూపీఏ కూటమికి వెన్నుదన్నుగా వున్న కమ్యూనిస్టులు మద్దతు వుపసంహరించడంతో కేంద్ర రాజకీయాల్లో కొత్త అంకానికి తెర లేచింది.

ఇదేం పద్ధతి?

అత్యున్నతమైన, ప్రజాస్వామ్యానికి తలమానికంగా భావించే పార్లమెంట్‌లో సభ్యులైనవారు కాసుల కోసం దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలను అవమానించేలా ప్రవర్తించడం బాధాకరం. కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం అణుఒప్పందం విషయంలో



మొండి పట్టుదలకు వెళ్లి పార్లమెంటు సభ్యులకు నోట్లకట్టలు ఎరవేసినట్లు పలు పార్టీల సభ్యులు ఆరోపించడాన్ని చూస్తుంటే ఎమ్మెల్యేలపై ప్రజల్లో వున్న కొద్దోగొప్పో గౌరవభావం పోయే ప్రమాదముంది.

వి.విసీష, నెల్లూరు.

అమెరికా అధ్యక్షుడు జార్జిబుష్ పదవీ కాలం ముగిసేలోగా అణు ఒప్పందం కుదుర్చుకోవాలని ప్రధాని మన్మోహన్ సింగ్, ఈ ఒప్పందం వల్ల దేశ సార్వభౌమత్వానికి ముప్పని కమ్యూనిస్టులు భావించడంతో యూపీఏ ప్రభుత్వ కూటమి బల నిరూపణకు సంసిద్ధమైంది. కమ్యూనిస్టులు ప్రభుత్వానికి మద్దతు వుపసంహరించడం, వీరి స్థానంలో కొత్త మిత్రుల కలయికలతో కేంద్ర రాజకీయం రసకందాయంలో పడింది. ఎలాగైనా అధికారాన్ని నిలుపుకొనేందుకు, ప్రభుత్వాన్ని నడపాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున పార్లమెంట్ సభ్యులను తమవైపు తిప్పుకొనేందుకు అన్ని అస్త్రాలు ప్రయోగించడం తెలిసిందే. దీంతో డబ్బులు వరదలా పారి కొందరు పార్లమెంట్ సభ్యులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా తమ తమ పార్టీల విప్‌ను ధిక్కరించి కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా, అణు ఒప్పందానికి మద్దతుగా ఓటు చేయడంతో 250 మంది సభ్యుల బలమున్న యూపీఏ కూటమి 277 ఓట్లను తెచ్చుకోగా, ప్రతిపక్షం 256 ఓట్లతో సరిపెట్టుకోవలసి వచ్చింది. అడ్డదారులు తొక్కి మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం చివరకు బల నిరూపణలో పై చేయి సాధించింది. కాని అప్రతిష్ట పాలయ్యింది. ప్రజాస్వామ్య వ్యవస్థపైనే నమ్మకం సన్నగిల్లింది. దీనిపై వివిధ వర్గాల ప్రజల నుంచి సేకరించిన అభిప్రాయాలు దిగువనిస్తున్నాం. చదవండి.



సిగ్గుచేటు!




ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యదేశమైన భారతదేశంలో పార్లమెంట్ సభ్యులే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాల్జేసేలా కోట్ల రూపాయలకు కక్కుర్తిపడి తమను గెలిపించిన ఓటర్లను, తమ పార్టీ నాయకత్వాన్ని మోసం చేసి అధికార పక్షానికి మద్దతు తెల్పడం సిగ్గుచేటు. కొందరు పార్లమెంటు సభ్యులు బల నిరూపణ సమయంలో నిందు సభలో అడ్డదారులు తొక్కి సభ్యసమాజం తలదించుకొనేలా ప్రవర్తించడాన్ని దేశ ప్రజలంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

రమణారెడ్డి, నెల్లూరు.

సర్కార్ విజయం

అణు ఒప్పందం అనేది దేశాభివృద్ధికి మంచిదనే అభిప్రాయాన్ని పలువురు మేధావులు వ్యక్తం చేశారు. దీనిపై కమ్యూనిస్టులు, ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేయడంతో ప్రభుత్వం బల పరీక్షకు సిద్ధపడింది.



ప్రతిపక్షాల కుయుక్తులను తిప్పికొట్టి పలువురు ఇతర పార్టీల ఎమ్మెల్యేలు సైతం యూపీఏ ప్రభుత్వానికి ఓటు చేయడంతో కేంద్ర సర్కార్ విజయం సాధించింది.


చంద్రశేఖర్, నెల్లూరు.

No. PLG / NL / 9 - 8 / 06
1-8-2008
ZAMINRYOT WEEKLY - NELLORE
Registered : RN 1156 / 57
16



హృదయపూర్వక శుభాకాంక్షలు

మిత్రమా **రవిచంద్ర** రత్నమా
కష్టేఫలి అన్నది భగవద్గీత సూత్రం
ఆచరణలో అది నిరూపించిన నువ్వు ఒక శాస్త్రం
కార్యకర్తల పాలిట నువ్వొక స్వర్గం
ఆరాధిస్తారు నిన్ను జనం కలకాలం
ప్రజలు ఆరాధించే నాయకుడివి నువ్వు
చిరకాలం ఆ బాటలో కొనసాగు
ఆంధ్ర రాజకీయాలకు తెలుగుదేశం చెప్పింది భాష్యం
చంద్రబాబుకు బాసటగా నువ్వు నిలుస్తావన్నది అందరు చెప్పిన సత్యం
యువతరం కోర్కెలకు జెండా నువ్వు
నవతరం ఆశలకు అజెండా నువ్వు
బడుగు వర్గాలకు నువ్వే ఆశాదీపం
బలపడనివ్వు నీదైన శైలిలో ఆశామార్గం
నీ ప్రతి కదలిక ప్రకంపన కావాలి
ప్రతిక్షణం నీ ఆశయాలతో సింహపురి ప్రతిధ్వనించాలి
తెలుగు యువత సారధ్యం నీకు నూతన తేజస్సు
నీ నాయకత్వంలో పరిమళించాలి పార్టీ యశస్సు
ఈ శుభవేళ అందుకో మా పుష్పాంజలి
కార్యకర్తల ఆశల హృదయాంజలి.



శ్రీ నారా చంద్రబాబునాయుడు



శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



పుట్టం బ్రహ్మానందరెడ్డి
EX మండలాధ్యక్షులు, మర్రిపాడు మండలం.

ABR INFRA PROJECTS pvt. Ltd,
Bangalore.

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.